మా కలం - సామాన్యుడి బలం
స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక

Dr. DAMA VIJAYKUMAR B.A., LLB
EDITOR
SWARNA SAGARAM TELUGU DAILY
AP State General Secretary
MALAMAHANADU
AP State Joint Secretary
National Consumer Right Commission
Founder & Chairman
Swarna Sagaram Foundation
9440352036
9666038944
vkdvijay09@gmail.com

మా కలం - సామాన్యుడి బలం
# స్వర్ణసాగరం
www.swarnasagaram.in జాతీయ తెలుగు దినపత్రిక

ఆంధ్రప్రదేశ్ తెలంగాణ | సంపుటి : 6 | సంచిక : 147 | పేజీలు : 8 | ఎడిటర్ : డా.దామా విజయ్‌కుమార్ | మంగళవారం 20 మే 2025 | వెల : 2-00



## ఉగ్ర కదలికలపై అప్రమత్తం

- డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ లేఖ
- రాష్ట్రంలో ఉగ్రవాద కదలికలపై నిరంతర అప్రమత్తత అవసరం
- రోహింగ్యాలు, ఉగ్రవాద సానుభూతిపరులు, స్లీపర్ సెల్స్ ఉనికిపై ప్రత్యేక దృష్టి సారించాలి

స్వర్ణసాగరం అమరావతి

ఆంధ్రప్రదేశ్‌లో అంతర్గత భద్రతపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డీజీపీకి ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ లేఖ రాశారు. ఆపరేషన్ సిందూర్ అనంతరం రాష్ట్రంలో ఉగ్రవాద కదలికలపై నిరంతర అప్రమత్తత అవసరమని, తీర ప్రాంత జిల్లాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. - మిగతా3లో




- ప్రజలిచ్చే ఫీడ్‌బ్యాక్‌తో మార్పులు చేయాలి: సీఎం
- సవలు, పథకాలపై పూర్తి సంతృప్తి రావాలి
- కొన్ని శాఖల్లో పరిస్థితి మెరుగైంది
- ఆర్టీసీలో సౌకర్యాలు, సేవలు మెరుగుపడాలి
- జూన్ 12 తర్వాత ఆకస్మిక తనిఖీలు
- డేటా అనలిటిక్స్‌తో ప్రజాభిప్రాయం తెలుస్తుంది
- 12 కల్లా వాట్సాప్ గవర్నెన్స్‌లో 500 సేవలు
- 3 ఉచిత సిలిండర్ల సొమ్ము ముందే జమ
- పథకాలు, సేవలపై సమీక్షలో ముఖ్యమంత్రి వెల్లడి

స్వర్ణసాగరం అమరావతి

టీడీపీ కూటమి ప్రభుత్వం ఏర్పాటై ఏడాది కావస్తోందని.. అన్ని శాఖల్లో ప్రభుత్వ పనితీరు, ప్రజా సేవల విషయంలో పూర్తి స్థాయి సంతృప్తి రావలసిందేనని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. కొన్ని శాఖల్లో మార్పు వచ్చిందని, అయితే ఆర్టీసీ లాంటి చోట్ల ఇంకా సేవల్లో నాణ్యత పెరగాల్సి ఉందని చెప్పారు. ఈ లోపాలను సరిచేసేందుకు జూన్ 12 తర్వాత ఎప్పుడైనా రాష్ట్రంలో ఆకస్మిక తనిఖీలు మొదలు పెడతానని ప్రకటించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల అమలు, వివిధ సేవలపై సోమవారం సచివాలయంలో ఆయన సమీక్ష నిర్వహించారు. ప్రతివారం నాలుగు శాఖల పరిధిలో పథకాలు, సేవలపై ప్రజల నుంచి వచ్చే ఫీడ్ బ్యాక్‌ను సమీక్షిస్తున్న ఆయన.. తాజాగా రేషన్, దీపం-2, ఏపీఎస్ఆర్టీసీ, పంచాయతీ సేవలపై ప్రజాభిప్రాయాలను పరిశీలించారు. ఈ శాఖల పరిధిలో అమలవుతున్న ప్రభుత్వ కార్యక్రమాలపై ప్రజల నుంచి ఐవీఆర్ఎస్, క్యూఆర్ కోడ్ తదితర విధానాల ద్వారా ఫీడ్ బ్యాక్ తీసుకున్నారు. ఈ అభిప్రాయాలపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్, సీఎంవో కార్యదర్శులతో చంద్రబాబు చర్చించారు.

### రేషన్ సరుకుల పంపిణీలో 'పశ్చిమ' టాప్

రేషన్ సరుకుల పంపిణీలో పశ్చిమ గోదావరి జిల్లా ప్రథమ స్థానంలో నిలిచింది. 'మీరు ఈ నెల రేషన్ సరుకులు తీసుకున్నారా' అనే ప్రశ్నకు 74 శాతం మంది అవునని సమాధానమిచ్చారు. 'రేషన్ సరుకుల నాణ్యత ఎలా ఉంది?'అనే ప్రశ్నకు 76 శాతం మంది బాగుందని చెప్పారు. గ్యాస్ సిలిండర్ల డెలివరీ సమయంలో డబ్బులు డిమాండ్ చేస్తున్నారా అనే ప్రశ్నకు 62 శాతం మంది లేదని చెప్పగా.. అనేక చోట్ల ఈ సమస్య ఉందని పలువురు వినియోగదారులు చెప్పారు. దీంతో 'దీపం-2' పథకం ద్వారా ఏటా ఇచ్చే 3 ఉచిత గ్యాస్ సిలిండర్ల సబ్సిడీ మొత్తాన్ని ఒకేసారి ముందుగానే లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయడం ద్వారా ఈ సమస్యను పరిష్కరించాలని సీఎం ఆదేశించారు. లబ్ధిదారులు తమకు కావలసినప్పుడు సిలిండర్ పొందవచ్చని చెప్పారు. - మిగతా3లో

## రూ. 10 లక్షలలోపు పనులు సాగునీటి సంఘాలు చేసుకోవచ్చు

- ఇరిగేషన్ పనులు, నిర్వహణ, మరమ్మత్తులకు రూ.344 కోట్లు
- టెలికాన్ఫరెన్స్‌లో ఎమ్మెల్యేలు, అధికారులకు సూచించిన మంత్రి నిమ్మల



స్వర్ణసాగరం అమరావతి

సాగునీటి సంఘాల ఆధ్వర్యంలో రూ. 10 లక్షల లోపు విలువ చేసే పనులు చేసుకోవచ్చని నీటి పారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు వెల్లడించారు. ఇరిగేషన్ పనులు, నిర్వహణ, మరమ్మత్తులకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రూ.344 కోట్లు విడుదల చేశారని పేర్కొన్నారు. ఈనెలాఖరు నాటికి ఓఅండ్ఎం పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు పనులపై ఎమ్మెల్యేలు, ఇరిగేషన్ అధికారులతో సోమవారం ఆయన టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఓ అండ్ ఎం పనుల ప్రాధాన్యతను దష్టిలో పెట్టుకుని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇంత పెద్ద మొత్తంలో నిధులను మంజూరు చేయటం ముదావహమన్నారు. ఈ ఏడాది ఖరీఫ్ ప్రారంభానికి ముందు అంటే, నేటి నుంచి కేవలం పది పన్నెండు రోజులు - మిగతా3లో



## మహిళలకు ఫ్రీ బస్సు పథకానికి ముహూర్తం ఏంటి?'

- వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ
- మహిళలకు హామీ ఇచ్చిన మేరకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చెయ్యాలి
- తల్లికి వందనం ఇస్తారో ఇవ్వరో తెలియదు.

స్వర్ణసాగరం విశాఖ

ఏపీలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం ఇస్తానని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇప్పటి వరకూ ఆ పథకం ప్రస్తావన తీసుకురాకపోవడంపై వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ ధ్వజమెత్తారు. మహిళలకు ఫ్రీ బస్సు స్కీమ్ - మిగతా3లో

## మేం పాక్‌కు ముందే చెప్పలేదు



- ఆపరేషన్ సిందూర్ ప్రారంభించిన తొలి దశలో పాక్ సహా ఇతర దేశాలకు సమాచారం ఇచ్చాం
- దాడికి ముందే ఈ సమాచారం బయటకు వెళ్లినట్లు కాంగ్రెస్ నేతలు అసత్య ఆరోపణలు చేస్తుంది
- రాహుల్ తమ ప్రభుత్వంపై నిందలు మోపాలనే దురుద్దేశంతోనే ఇటువంటి వ్యాఖ్యలు చేస్తున్నారు



## పీఎం ఆవాస్ యోజన గడువు పొడిగింపు

- 'మినిస్ట్రీ ఆఫ్ హౌసింగ్ అండ్ అర్బన్ అఫైర్స్' నిర్ణయం
- జూన్ 25, 2015న ప్రారంభించిన ప్రధాన్ మంత్రి ఆవాస్ యోజన అర్బన్
- మంజూరైన ఇళ్లను పూర్తి చేయడానికి ఎక్కువ సమయం
- పట్టణ ప్రాంతాల్లో అర్హులైన ప్రజలు ఇళ్లను నిర్మించుకోవడానికి కేంద్ర సహాయం అందించే స్కీమ్.

## అద్భుత క్షేత్రం కాళేశ్వరం

- సరస్వతి పుష్కరాలకు రూ.35 కోట్లు ఏ మూలకు సరిపోతాయి
- పుష్కరాల నిర్వహణలో ప్రభుత్వం ఫెయిలైంది.
- కుంభమేళాలో 50 కోట్ల మంది భక్తులకు అద్భుతమైన ఆతిధ్యమిచ్చాం
- 50 లక్షల మంది భక్తులకు ఏర్పాట్లు చేయలేకపోయారు.
- బీజేపీ అధికారంలో ఉంటే పుష్కరాలను దక్షిణాది మొత్తం పండుగలా నిర్వహించే వాళ్లం
- కాళేశ్వరాన్ని అద్భుతమైన అధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దండి



స్వర్ణసాగరం జయశంకర్ భూపాలపల్లి

కాళేశ్వరాన్ని అద్భుతమైన అధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. అందాల పోటీలపై ఉన్న శ్రద్ధ రాష్ట్ర ప్రభుత్వానికి పుష్కర ఏర్పాట్లపై లేదని విమర్శించారు. కాళేశ్వరం పుష్కర ఘాట్‌లో పుష్కర స్నానమాచరించి ముక్తేశ్వరుడిని సోమవారం బండి సంజయ్ కుమార్ దంపతులు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి సంజయ్ కుమార్ మాట్లాడుతూ.... కుంభమేళాలో 50 కోట్ల మంది భక్తులకు అద్భుతమైన ఆతిధ్యమిచ్చామని తెలిపారు. కాళేశ్వరం సరస్వతి పుష్కరాలకు రూ.35 కోట్లు మాత్రమే కేటాయించారని అట్టి నిధులు సరిపోవని ఇంకొన్ని నిధులు కేటాయించాలన్నారు. కుంభమేళా సందర్భంగా 50 కోట్ల మంది భక్తులకు కేంద్ర ప్రభుత్వం అద్భుతమైన - మిగతా3లో



## హైకోర్టు మాజీ న్యాయమూర్తులందరికీ సమాన పెన్షన్

- కేంద్ర ప్రభుత్వానికి సుప్రీం ఆదేశాలు
- విశ్రాంత న్యాయమూర్తులకు తక్కువ పెన్షన్ ఇస్తుండడంపై తాజాగా సుప్రీంకోర్టు విచారణ
- న్యాయవ్యవస్థకు ఉన్న స్వాతంత్ర్యాన్ని కాపాడటానికి, గౌరవాన్ని నిలబెట్టడానికి న్యాయమూర్తుల జీతాల మాదిరిగానే, పదవీ విరమణ తర్వాత ప్రయోజనాలు కూడా ఒకేరకంగా ఉండాలి

# హైకోర్టు మాజీ న్యాయమూర్తులందరికీ సమాన పెన్షన్



దిల్లీ: కొంతమంది హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తులకు తక్కువ పెన్షన్ ఇస్తుండడంపై తాజాగా సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. ఇందులోభాగంగా.. హైకోర్టు మాజీ న్యాయమూర్తులందరికీ పూర్తిస్థాయిలో సమాన పెన్షన్ అందజేయాలని కేంద్ర ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది. ఉద్యోగంలో చేరిన తేదీ, ఇతర విషయాలతో సంబంధం లేకుండా మాజీ న్యాయమూర్తులకు పెన్షన్ ఇవ్వాలని అత్యున్నత న్యాయస్థానం పేర్కొంది. జాతీయ గ్రీన్ ట్రిబ్యునల్ న్యాయమూర్తులకు, అన్ని జిల్లాల న్యాయమూర్తులకు పదవీ విరమణ తర్వాత ప్రయోజనాలు సమానంగా ఉండాలని స్పష్టం చేసింది. న్యాయవ్యవస్థకు ఉన్న స్వాతంత్ర్యాన్ని కాపాడటానికి, గౌరవాన్ని నిలబెట్టడానికి న్యాయమూర్తుల జీతాల మాదిరిగానే, పదవీ విరమణ తర్వాత ప్రయోజనాలు కూడా ఒకేరకంగా ఉండాలని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయి అభిప్రాయం వ్యక్తంచేశారు. శాశ్వత, అదనపు న్యాయమూర్తుల మధ్య ఎటువంటి తేడాను చూపకూడదని పేర్కొన్నారు. వితంతువులు, ఇతర ఆధారపడిన వారికి గ్రాట్యూటీ, కుటుంబ పెన్షన్ వంటి ప్రయోజనాలు కూడా అందరు న్యాయమూర్తులకు ఒకేరకంగా అందించాలన్నారు. టెర్మినల్ ప్రయోజనాల కోసం పదవీవిరమణ తర్వాత న్యాయమూర్తుల మధ్య ఎటువంటి వివక్ష చూపినా అది ఆర్టికల్ 14ను ఉల్లంఘించినట్లు అవుతుందని సీజేఐ పేర్కొన్నారు. అందువల్ల అన్ని హైకోర్టుల న్యాయమూర్తులు.. వారు ఎప్పుడు ప్రవేశించారనే దానితో సంబంధం లేకుండా పూర్తి పెన్షన్ పొందడానికి అర్హులని అన్నారు. ఇకపై అన్ని హైకోర్టుల మాజీ ప్రధాన న్యాయమూర్తులకు సంవత్సరానికి రూ.15 లక్షల పెన్షన్.. రిటైర్డ్ హైకోర్టు న్యాయమూర్తులకు రూ.13.5 లక్షల పూర్తి పెన్షన్ చెల్లించాలని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్ నేతృత్వంలోని సుప్రీంకోర్టు ధర్మాసనం కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది.

# బెంగళూరులో భారీ వర్షం.. కర్ణాటక అతలాకుతలం







**బెంగళూరు:** తెలుగు రాష్ట్రాలతో పాటు దేశంలోని వివిధ ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. రానున్న ఐదు రోజులు పలు రాష్ట్రాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. మరోవైపు.. రెండు రోజులుగా కర్నాటకలో భారీ వర్షం కురుస్తోంది. ఆదివారం బెంగళూరు నగరంలో ఈ సీజన్‌లోనే అతిపెద్ద వర్షపాతం నమోదైంది. దీంతో, రోడ్లన్నీ చెరువులను తలపిస్తున్నాయి. ఈ క్రమంలో సహాయక చర్యలను పరిశీలించేందుకు వరద నీటిలోనే ఎమ్మెల్యే జేసీబీపై వెళ్లారు. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. కర్ణాటకలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో నగరంలోని అనేక ప్రాంతాలు జలమయమయ్యాయి. ఎడతెరిపి లేకుండా వర్షం (%తీ్ఖఱఅ%) కురవడంతో వరదలు వచ్చాయి. మాన్యత టెక్ పార్క్, హంపీనగర, కాటన్ పేట్, అంజనాపుర, బాగలకుంటె, జక్కూరు, హెూరమావు, శెట్టిహళ్లి, విశ్వేశ్వరపురా, విద్యాపీఠ, హెమ్మిగెపురా, సిల్క్ బోర్డులో ప్రాంతాలు నీట మునిగాయి. బెంగళూరు రూరల్, కోలార్, చిక్కబళ్లాపూర్, రామనగర, మైసూరు, హాసన్, తుమకూరు మరియు ఇతర జిల్లాల్లో భారీ వర్షం కురిసింది. యలహంక, కేఆర్‌పురం, ఇతర ప్రాంతాల్లో నీరు ఇళ్లలోకి చేరడంతో నివాసితులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. భారీ వర్షాల నేపథ్యంలో స్థానిక ఎమ్మెల్యే బస్వరావు సహాయక చర్యలను పరిశీలించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లోకి జేసీబీపై వెళ్లారు. స్థానికులను పరామర్శించి.. వరద సహాయక చర్యల్లో పాల్గొన్నారు.

22 జిల్లాలకు ఎల్లో అలర్ట్..

బెంగళూరు సహా 22 జిల్లాలకు వాతావరణ శాఖ 'ఎల్లో అలర్ట్' ప్రకటించింది. మే 22 వరకు ఉడిపి, బెలగావి, ధారవాడ, గడగ్, హవేరి ప్రాంతాల్లో 30-40 కిమీ వేగంతో ఈదురుగాలులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. దాదాపు వారం రోజుల పాటు వర్షం కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఈ మేరకు ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు ప్రయాణించవద్దని సూచించింది.

# జన్‌సురాజ్ పార్టీ తొలి అధ్యక్షుడిని ప్రకటించిన ప్రశాంత్ కిషోర్



**పాట్నా:** ప్రముఖ ఎన్నికల వ్యూహకర్త, జన్ సురాజ్ పార్టీ వ్యవస్థాపకుడు ప్రశాంత్ కిషోర్ తమ పార్టీ తొలి జాతీయ అధ్యక్షుడిని సోమవారంనాడు ప్రకటించారు. భారతీయ జనతా పార్టీ మాజీ ఎంపీ ఉదయ్ సింగ్ ను పార్టీ జాతీయ అధ్యక్షుడిగా నియమించారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో తొలిసారి పూర్తి స్థాయిలో జన్ సురాజ్ పార్టీ అడుగుపెడుతున్న నేపథ్యంలో ఆయన ఈ కీలక నియామకం చేశారు. పూర్ణియాకు రెండు సార్లు ఎంపీగా పని చేసిన ఉదయ్ సింగ్ 2019లో బీజేపీని వదిలిపెట్టి కాంగ్రెస్‌లో చేరారు. ఆ తర్వాత 2024 లోక్‌సభ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థి పప్పూ యాదవ్‌కు సపోర్ట్ చేశారు. ప్రశాంత్ కిషోర్ గత ఏడాది అక్టోబర్ 2న 'సున్ సురాజ్' పార్టీని ప్రారంభించారు. పూర్తి స్థాయి అధ్యక్షుడు లేకుండానే పార్టీని ప్రారంభించిన ఆయన... పార్టీలో తాను ఎలాంటి పదవుల్లోనూ ఉండటం లేదని స్పష్టం చేశారు. పార్టీకి వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మాజీ ఐపీఎస్ అధికారి మనోజ్ భారతిని నియమించారు. కాగా, జన్‌సురాజ్ పార్టీ గత ఏడాది బీహార్‌లో జరిగిన ఉప ఎన్నికల్లో మూడు నియోజకవర్గాల్లో పోటీ చేసి ఒక్కటీ గెలుచుకులేకపోయింది. డిపాజిట్ సైతం కోల్పోయింది. ఉప ఎన్నికలు జరిగిన నాలుగు అసెంబ్లీ స్థానాలను బీజేపీ కైవసం చేసుకుంది. ఇమామ్‌గంజ్ నియోజకవర్గాన్ని తిరిగి నిలబెట్టుకోగా, తరారి, రామ్‌గఢ్, బెలగంజ్ నియోజకవర్గాలను ఇండియా కూటమి నుంచి తమ ఖాతాలోకి వేసుకుంది. ఈ ఏడాది అక్టోబర్-నవంబర్ మాసాల్లో బీహార్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి.

# జ్యోతి మల్హోత్రా కేసులో సంచలన విషయాలు.. హైదరాబాద్, పూరీలో ఏం జరిగింది?



ఢిల్లీ: దాయాది పాకిస్తాన్‌కు గూఢచర్యం చేస్తూ పలువురు భారతీయులు అరెస్ట్ అవుతున్నారు. ఇప్పటికే హర్యానాకు చెందిన యూట్యూబర్ జ్యోతి మల్హోత్రా అరెస్ట్ కాగా, తాజాగా యూపీకి చెందిన షహజాద్ అనే వ్యక్తిని.. అధికారులు అరెస్టు చేశారు. ఈ మేరకు అధికారిక ప్రకటన కూడా విడుదల చేశారు. ఉత్తరప్రదేశ్‌లో ఉంటూ పాకిస్తాన్ కు కీలక సమాచారాన్ని అందిస్తున్నట్లు గుర్తించి అతన్ని అరెస్టు చేశారు. మరోవైపు.. యూట్యూబర్ జ్యోతి మల్హోత్రా కేసులో సంచలన విషయాలు బయటకు వస్తున్నాయి. హైదరాబాద్‌లోనూ జ్యోతి మల్హోత్రా జాడలు ఉన్నట్టు పోలీసులు గుర్తించారు. యూట్యూబర్ జ్యోతి మల్హోత్రా కేసు విచారణలో పలు విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. పహల్గాంలో ఉగ్రదాడి జరగడానికి కొన్ని నెలల ముందు ఆమె ఆ ప్రాంతానికి వెళ్లినట్లు దర్యాప్తులో వెల్లడైంది. ఒకసారి చైనాకూ వెళ్లొచ్చినట్లు పోలీసులు వెల్లడించారు. పహల్గాం సమాచారాన్ని పాక్ ఏజెంట్లకు చేరవేసి ఉంటుందని అధికారులు అనుమానిస్తున్నారు. పాకిస్తాన్ ఐఎస్ఐతో సంబంధాలున్న ఆ దేశ హైకమిషన్ ఉద్యోగి డానిష్‌తో జ్యోతికి సన్నిహిత సంబంధాలున్నట్లు తెలిసింది. 'ఆపరేషన్ సిందూర్' అనంతరం నెలకొన్న ఉద్రిక్తతల సమయంలో ఆమె ఢిల్లీలోని పాక్ రాయబార కార్యాలయంలోని అధికారి డానిష్‌తో టచ్‌లో ఉన్నట్లు నిర్ధరించారు. జ్యోతిని అతడు ట్రాప్ చేసినట్లు గుర్తించారు. దీనిపై పోలీసులు మరింత లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. జ్యోతి మల్హోత్రా జాడలు హైదరాబాద్‌లోనూ కనిపించాయి. 2023 సెప్టెంబరులో ప్రధాని మోదీ వర్చువల్‌గా హైదరాబాద్-బెంగళూరు వందేభారత్ రైలును ప్రారంభించిన సమయంలో ఆమె హడావుడి చేశారు. సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో అప్పటి గవర్నర్ తమిళిసైతోపాటు కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ పాల్గొన్న కార్యక్రమంలో యూట్యూబర్‌గా వీడియోలు చేస్తూ హల్‌చల్ చేశారు. తాజాగా ఆమె అరెస్ట్ కావడంతో అప్పటి ఆమె వీడియోలు, చిత్రాలు తాజాగా సోషల్‌మీడియాలో వైరల్‌గా మారాయి. అయితే, హైదరాబాద్ వచ్చిన సమయంలో ఆమె ఎవరినైనా కలిశారా? కలిస్తే అక్కడ ఏమైనా వీడియోలు తీశారా? అన్న కోణాల్లో నిఘా వర్గాలు ఆరా తీస్తున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఇది చర్చనీయాంశంగా మారింది. ఇదిలా ఉండగా.. తాజాగా జ్యోతి మల్హోత్రాతో పూరీకి చెందిన మరో యూట్యూబర్ ప్రియాంక సేనాపతికి ఉన్న సంబంధంపై ఒడిశా పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. పాక్‌కు గూఢచర్యం కేసులో జ్యోతితోపాటు ఆమెకు సహకరించిన మరో ఆరుగురిని హర్యానా పోలీసులు అరెస్టు చేశారు. నిందితురాలి సోషల్ మీడియా ఖాతాలను పరిశీలించగా, ఆమెకు ఒడిశాలోని పూరీకి చెందిన ప్రియాంకతో సన్నిహిత సంబంధాలున్నట్లు గుర్తించారు. ఆ విషయాన్ని పూరీ పోలీసు యంత్రాంగానికి తెలియజేయడంతో ఎస్పీ వినీత్ అగర్వాల్ ఆధ్వర్యంలో విచారణ చేపట్టారు.

## మేం పాక్‌కు ముందే చెప్పలేదు



**ఇంటర్నెట్ డెస్క్:** ఆపరేషన్ సిందూర్ గురించి ముందుగానే సమాచారం ఇవ్వడం వల్ల పాక్ అప్రమత్తం అయ్యిందని కాంగ్రెస్ చేస్తున్న వ్యాఖ్యలను భారత విదేశాంగ శాఖ కొట్టిపడేసింది. ఆపరేషన్ సిందూర్ ప్రారంభించిన తొలి దశలో పాక్ సహా ఇతర దేశాలకు సమాచారం ఇచ్చామని కేంద్ర విదేశాంగ మంత్రి జైశంకర్ తెలిపినట్లు పేర్కొంది. కానీ దాడికి ముందే ఈ సమాచారం బయటకు వెళ్లినట్లు కాంగ్రెస్ నేతలు అసత్య ఆరోపణలు చేస్తుందని తెలిపింది. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సైతం జైశంకర్‌పై అసత్య ఆరోపణలు చేస్తున్నారని చెప్పింది. భాజపా రాహుల్ వ్యాఖ్యలను తప్పుబట్టింది. రాహుల్ తమ ప్రభుత్వంపై నిందలు మోపాలనే దురుద్దేశంతోనే ఇటువంటి వ్యాఖ్యలు చేస్తున్నారని ఆరోపించింది. ఆపరేషన్ సిందూర్‌పై బ్రీఫింగ్ ఇస్తూ.. మిలిటరీ ఆపరేషన్స్ డైరెక్టర్ జనరల్ లెఫ్టినెంట్ జనరల్ రాజీవ్ ఘాయ్ చేసిన ప్రకటనను ఆ పార్టీ ఉటంకించింది. ఆపరేషన్ ప్రారంభించిన వెంటనే తాము ఉగ్రస్థావరాలపై దాడులు చేస్తున్నట్లు పాక్‌కు చెప్పడానికి ప్రయత్నించగా.. భవిష్యత్తులో ఆ దాడులకు తాము తీవ్ర సమాధానం ఇస్తామని దాయాది దేశం చెప్పినట్లు లెఫ్టినెంట్ జనరల్ పేర్కొన్నట్లు భాజపా తెలిపింది. జైశంకర్ విదేశాల్లో ఉన్నప్పుడు కాంగ్రెస్ ఆయనపై ఇటువంటి వ్యాఖ్యలు చేయడం సరికాదని మండిపడింది. పీఐబీ (ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో) సైతం కాంగ్రెస్ ఆరోపణలను తోసిపుచ్చింది. కేంద్రమంత్రి ఈ ప్రకటన చేయలేదని తన ఫ్యాక్ట్‌చెక్‌లో పేర్కొంది.

రాహుల్ గాంధీ సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. ఆపరేషన్ సిందూర్ ప్రారంభానికి ముందే ఉగ్రవాద లాంచ్‌ప్యాడ్‌లపై దాడి చేస్తున్నామని..పాక్ సైన్యం వాటికి దూరంగా ఉండాలని భారత్ చెప్పినట్లు జైశంకర్ పేర్కొన్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అలా చేయడం వల్ల దాయాది దేశం ముందుగానే అప్రమత్తమయ్యిందని ఆరోపించారు.

## పీఎం ఆవాస్ యోజన గడువు పొడిగింపు



సొంతంగా ఇల్లు నిర్మించుకోవాలని అందరూ అనుకుంటారు. అయితే ఆర్థిక ఇబ్బందుల కారణంగా.. ఇల్లు కట్టుకోవడం బహుశా అందరికీ సాధ్యం కాకపోవచ్చు. అలాంటి వారికోసం కేంద్ర ప్రభుత్వం.. ప్రధాన్ మంత్రి ఆవాస్ యోజన-అర్బన్ స్కీమ్ తీసుకొచ్చింది. ఈ పథకం గడువును పొడిగిస్తూ 'మినిస్ట్రీ ఆఫ్ హెూసింగ్ అండ్ అర్బన్ అఫైర్స్' నిర్ణయం తీసుకుంది. జూన్ 25, 2015న ప్రారంభించిన ప్రధాన్ మంత్రి ఆవాస్ యోజన అర్బన్ గడువును.. 2025 డిసెంబర్ 30, 2025 వరకు పొడిగించారు. దీనివల్ల మంజూరైన ఇళ్లను పూర్తి చేయడానికి ఎక్కువ సమయం లభిస్తుంది. లబ్ధిదారులు తమ గృహ ప్రయోజనాలను క్లెయిమ్ చేసుకోగలరు. 2022 మార్చి 31 నాటికి మంజూరైన ఇళ్ల నిర్మాణం పూర్తి చేయడానికి ఈ గడువును పెంచడం జరిగింది.

**పీఎంఏవై-యూ 2.0**

ప్రధాన మంత్రి ఆవాస్ యోజన-అర్బన్ 2.0 అనేది.. పట్టణ ప్రాంతాల్లో అర్హులైన ప్రజలు ఇళ్లను నిర్మించుకోవడానికి కేంద్ర సహాయం అందించే స్కీమ్. ఆర్థికంగా వెనుకబడినవారు, తక్కువ ఆదాయ మార్గాలు ఉన్నవారు, దేశంలో ఎక్కడా సొంత పక్కా ఇల్లు లేని కుటుంబాలు ఈ పథకానికి అర్హులు.

## మరో పాక్ గూఢచారి నెట్‌వర్క్ గుట్టురట్టు.. ఆపరేషన్ సిందూర్ వివరాలు లీక్ చేసిన ఇద్దరు అరెస్ట్



**చండీగఢ్:** పాకిస్థాన్‌కు రహస్యాలు చేరవేసే మరో గూఢచార నెట్‌వర్క్ గుట్టు రట్టయ్యింది. ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్థాన్‌కు కీలక సమాచారాన్ని లీక్ చేసిన ఇద్దరిని పంజాబ్ పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితులను గురుదాస్‌పూర్‌కు చెందిన సుఖ్‌ప్రీత్ సింగ్, కరణ్‌బీర్ సింగ్‌గా గుర్తించారు. 19 నుంచి 20 ఏళ్ల వయస్సున్న ఇద్దరు యువకులు ఆపరేషన్ సిందూర్‌కు సంబంధించిన వివరాలతోపాటు పంజాబ్, హిమాచల్ ప్రదేశ్, జమ్ముకశ్మీర్‌లో సైనిక దళాల కదలికలు, కీలకమైన వ్యూహాత్మక ప్రదేశాల సమాచారాన్ని పాకిస్థాన్ నిఘా సంస్థ ఐఎస్ఐకు అందించారని పంజాబ్ పోలీస్ డైరెక్టర్ జనరల్ గౌరవ్ యాదవ్ తెలిపారు. నిఘా సంస్థల సమాచారం ఆధారంగా వారి మొబైల్ ఫోన్లు పరిశీలించగా పాక్‌కు గూఢచర్యం వహిస్తున్నట్లుగా నిర్ధారణ అయ్యిందని చెప్పారు. కాగా, మూడు మొబైల్ ఫోన్లు, ఎనిమిది లైవ్ కార్ట్రిడ్జ్‌లను నిందితుల నుంచి స్వాధీనం చేసుకున్నట్లు పోలీస్ అధికారి తెలిపారు. వారి బ్యాంకు ఖాతాలకు లక్ష బదిలీ అయ్యిందని బోర్డర్ రేంజ్ డీఐజీ సతీందర్ సింగ్ చెప్పారు. గత 20 రోజులుగా పాకిస్థాన్‌కు రహస్య సమాచారాన్ని వారు లీక్ చేస్తున్నారని ఆరోపించారు. గురుదాస్‌పూర్ పోలీసులు దీనిని ఛేదించారని తెలిపారు. నిందితులైన యువకులు డ్రగ్స్‌కు బానిస అయ్యారని అన్నారు. అధికారిక రహస్యాల చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. దర్యాప్తులో మరిన్ని వివరాలు తెలిసే అవకాశమున్నదని వెల్లడించారు.

## షాషీ జామా మసీదులో సర్వే కొనసాగుతుంది: అలహాబాద్ హైకోర్టు



**లక్నో:** ఉత్తరప్రదేశ్‌లోని సంభల్‌లో ఉన్న షాషీ జామా మసీదు సర్వేలో కీలక పరిణామం చోటు చేసుకుంది. షాహీ జామా మసీదు సర్వే నిర్వహించాలన్న 2024 నవంబర్‌లో ట్రయల్ కోర్టు ఉత్తర్వుల్ని నిలిపివేయాలంటూ దాఖలైన పిటిషన్‌ను అలహాబాద్ హైకోర్టు తిరస్కరించింది. షాహీ జామా మసీదు సర్వే నిర్వహించాలని ట్రయల్ కోర్టు ఇచ్చిన ఉత్తర్వుల్ని నిలిపివేయాలని కోరుతూ ముస్లిం సంస్థ ప్రతినిధులు అలహాబాద్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఆ పిటిషన్‌పై సోమవారం (మే19) అలహాబాద్ హైకోర్టు విచారణ చేపట్టింది. ట్రయల్ కోర్టు ఉత్తర్వులు నిలిపివేయాలన్న పిటిషన్‌ను కొట్టివేసింది. సర్వే కొనసాగుతుందని స్పష్టం చేసింది.

# లోపాలకు చెక్



-మొదటిపేజీ తరువాయి

వారి నుంచి గ్యాస్ ఏజెన్సీల నిర్వాహకులు, ఇతర స్థాయిల్లో ఎక్కడా అదనంగా డబ్బులు వసూలు చేసే పరిస్థితి ఉండకూడదని అధికారులకు స్పష్టం చేశారు. ఆర్టీసీ సేవలపై ప్రయాణికుల నుంచి ఆశించిన స్థాయిలో సంతృప్తి వ్యక్తం కాలేదని.. తాగునీటిపై 44 శాతం, టాయ్‌లెట్ల నిర్వహణపై 55 శాతం మంది అసంతృప్తి వెల్లడించారని తెలిపారు. బస్టాండ్లలో తాగునీటి సౌకర్యం, టాయ్‌లెట్ల నిర్వహణపై ప్రయాణికుల నుంచి తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోందని, దీనిని సరిచేసుకోవాలని సూచించారు. ఇక పంచాయతీల్లో గతంతో పోల్చుకుంటే చెత్త సేకరణ మెరుగైందని సీఎం అన్నారు. రానున్న రోజుల్లో డ్వాక్రా మహిళలకు తడిచెత్త నిర్వహణ బాధ్యత అప్పగించి కంపోస్ట్ తయారీ చేపడతామని తెలిపారు.

**ప్రభుత్వ సేవల్లో డేటా అనలటిక్స్ కీలకం..**

ప్రభుత్వ సేవల విషయంలో డేటా అనలటిక్స్ కీలకమని సీఎం చెప్పారు. డేటా ఆధారంగా ఆయా శాఖలు తమ పనితీ రును క్షేత్ర స్థాయి నుంచి పరిశీలించుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. ప్రజల నుంచి వచ్చే ఫీడ్ బ్యాక్‌ను సమర్థం గా విశ్లేషిస్తే.. ప్రభుత్వ సేవల్లో అనూహ్య మార్పులు తేవొచ్చని తెలిపారు. ఉన్నతాధికారులు ఆయా శాఖలపై వచ్చే డేటాపై అనలటిక్స్ ద్వారా సేవలను మెరుగుపరచాలని ఆదేశించారు.

**45 లక్షల మందికి వాట్సాప్ సేవలు**

వాట్సాప్ గవర్నెన్స్‌లో 325 సేవలు అందుతున్నాయని.. 'మన మిత్ర' ద్వారా వాట్సాప్ సేవలు అందుబాటులోకి వచ్చాక 45 లక్షల మంది ఈ సేవలను విజయవంతంగా వినియోగించుకున్నారని చంద్రబాబు తెలిపారు. జూన్ 12వ తేదీ నాటికి 500 సేవలు అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. ఓర్వకల్లు పారిశ్రామిక నోడ్‌లో 300 ఎకరాల్లో ప్రభుత్వ ప్రతిపాదిత డ్రోన్ సిటీ ఏర్పాటు కానుందని.. ఇందులో మొదటి దశను 116 ఎకరాల్లో నెలకొల్పుతున్నారని చెప్పారు. ఇందులో భాగస్వాములయ్యేందుకు 38 సంస్థలు ఆసక్తి చూపించాయన్నారు. టెండర్ల ప్రక్రియ జూన్ 12నాటికి పూర్తవుతుందని వివరించారు.

# కుడి, ఎడమ చేతులకు సంకెళ్లేగా?



వైసీపీ అధినేత వైఎస్ జగన్ చుట్టూ ఉన్న కోటరీని కూటమ ప్రభుత్వం టార్గెట్ చేసినట్లు కనపడుతుంది. జగన్ అధికారంలో ఉండగా చంద్రబాబు సామాజికవర్గానికి చెందిన వారి ఆర్థిక మూలాలను దెబ్బకొట్టే ప్రయత్నం చేశారు. అయితే చంద్రబాబు రాజకీయ తెలిసిన వ్యక్తి. అందుకే సామాజికవర్గాన్ని టార్గెట్ చేసినట్లు కనిపించకుండా అదే వర్గం వారిని అరెస్ట్ చేయకుండా అన్ని సామాజికవర్గాలను అరెస్ట్ చేస్తూ వారిపై కేసులు నమోదు చేస్తూ మరొకకొత్త విధానానికి కూటమి సర్కార్ శ్రీకారం చుట్టింది. దీంతో పాటు జగన్ కు కుడి, ఎడమ భుజాలుగా ఉన్నవారిని కూడా అదుపులోకి తీసుకుని కేసుల్లో ఇరికించి జైలుకు పంపితే జగన్ ఒంటరి వాడు అవుతాడన్న అంచనాలు కావచ్చు చంద్రబాబు రాజకీయం అలాగే ఉంటుంది. ముందు నందిగం సురేశ్ జైలుకు వెళ్లారు. హత్య కేసులో ఆయన జైలు ఊచలు లెక్కపెట్టి వచ్చారు. తర్వాత పోసాని కృష్ణమురళిపై కేసు మీద కేసులు పెడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఒక రౌండ్ వేశారు. జైల్లో కొన్నాళ్లున్న పోసాని కృష్ణమురళి ఎట్టకేలకు బెయిల్ తో బతుకు జీవుడా అని బయటపడ్డారు. ఇక వల్లభనేని వంశీ మూడు నెలల నుంచి విజయవాడ జిల్లా జైలులోనే ఉన్నారు. వంశీపై వరస కేసులు నమోదవుతున్నాయి. అంటే చంద్రబాబు ఒకే సామాజికవర్గాన్ని టార్గెట్ చేశారన్న ముద్ర మాత్రం వేసుకోలేదు. ఇప్పుడు జగన్ కోటరీలో ఒక్కొక్కరు నేరుగా జైలులోకి వెళుతున్నారు. ఇక ఇంకా అనేక మంది లైన్ లో ఉన్నారని చెబుతున్నారు గత ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వంలో టీడీపీని ఇబ్బందిపాలు చేసింది జగన్ తో పాటు కోటరీ కూడా ప్రధాన కారణమని చంద్రబాబు గట్టిగా నమ్ముతున్నారు. ఏపీ మద్యం స్కామ్ కేసులో ఇప్పటికే అరెస్టయిన ఏడుగురిలో దాదాపు నలుగురు జగన్ కోటరీలో ఉన్నవారే. మాజీ ఐఏఎస్ అధికారి ధనుంజయ్ రెడ్డి, జగన్ కు ఓఎస్డీగా వ్యవహరించిన కృష్ణమోహన్ రెడ్డిలు కూడా జగన్ కు నాడు రైట్ హ్యాండ్ గా వ్యవహరించారు. వీరిద్దరి అనుమతి లేనిదే జగన్ క్యాంప్ కార్యాలయంలోకి మంత్రులు కూడా కాలుమోపలేని పరిస్థితి నాడు. వీరే రాజకీయ నిర్ణయాలు కూడా తీసుకుంటున్నారు. అభ్యర్థుల ఎంపికతో పాటు అభివృద్ధి పనుల మంజూరులోనూ వీరే కీలకంగా మారారు. ఇప్పుడు కూడా వీరిద్దరూ జగన్ కు సలహాలు, సూచనలు ఇస్తున్నారు. ఇక వీరితో పాటు లైన్ లో మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుటుంబం కూడా ఉంది. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుటుంబ సభ్యులపై ఇప్పటికే అటవీ భూముల ఆక్రమణ కేసు నమోదయింది. రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి కూడా మద్యం స్కామ్ కేసులో నిందితుడిగా ఉన్నారు. వీరితో పాటు నాడు ప్రభుత్వ సలహాదారుగా, సకల శాఖల మంత్రిగా వ్యవహరించిన సజ్జల రామకృష్ణారెడ్డి కూడా క్యూలో ఉన్నారని చెబుతున్నారు. చిట్ట చివరకు జగన్ ను టార్గెట్ చేయనున్నారు. ఇలా జగన్ చుట్టూ ఉన్న కోటరీని ఇబ్బందులు పాలు చేసి వారిపై కేసులు పెట్టి జైలుకు పంపగలిగితే మాత్రం జగన్ ను ఒకరకంగా దెబ్బకొట్టినట్లవుతుందన్న భావనలోనే ఈ ప్రభుత్వం ఉన్నట్లు జరుగుతున్న పరిణామాలను బట్టి చూస్తే అర్థమవుతుంది.

# మద్యం స్కామ్ అరెస్ట్‌లు ఎవరు



**నెల్లూరు :** ఆంధ్రప్రదేశ్ లో మద్యం స్కామ్ కేసు విచారణ వేగం అందుకుంది. ఇప్పటికే ఈ కేసులో ఏడుగురు అరెస్ట్ అయ్యారు. కీలక నిందితులందరీని అరెస్ట్ చేశారు. 2019 -2024 మధ్య కాలంలో ఆంధ్రప్రదేశ్ లో మద్యం దుకాణాల నిర్వహణ, డిస్టలరీ నుంచి కొనుగోలు విషయంలో పెద్దయెత్తున అవినీతి జరిగిందన్న ఆరోపణలు వచ్చాయి. ప్రభుత్వమే లిక్కర్ దుకాణాలను నిర్వహించడంతో పాటు డిజిటల్ పేమెంట్ కు అంగీకరించకపవడంపై కూడా పలు అనుమానాలు తలెత్తాయి. దీంతో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే మద్యం స్కామ్ పై స్పెషల్ ఇన్విస్టిగేషన్ టీం ను ఏర్పాటు చేసింది. దాదాపు పది వేల కోట్ల రూపాయల మేరకు కుంభకోణం జరిగిందన్న అంచనాలు వినిపిస్తున్నాయి. ఈడీ కూడా ఎంటర్ కావడంతో... దీంతో ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ అధికారులు కూడా దీనిపై విచారణకు సిద్ధమయ్యారు. మనీలాండరింగ్ జరిగిందన్న ఆరోపణల నేపథ్యంలో ఈడీ అధికారులు కూడా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. అయితే ఇప్పటి వరకూ నాటి ముఖ్యమంత్రి జగన్ కు దగ్గరగా ఉండి, కోటరీలో ప్రధానంగా ఉన్నవారిని కూటమి ప్రభుత్వం తొలుత టార్గెట్ చేసిందన్న ప్రచారం ఊపందుకుంది. విజయసాయిరెడ్డి వైసీపీకి రాజీనామా చేసిన అనంతరం ఆయన ఇచ్చిన ఆధారాల మేరకు రాజ్ కసిరెడ్డిని అరెస్ట్ చేసిన సిట్ అధికారులు తర్వాత వరసగా దిలీప్ ను అరెస్ట్ చేశారు. గోవిందప్ప బాలాజీని మైసూరులో అరెస్ట్ చేసి తీసుకు వచ్చారు. వీరితో పాటు రాజ్ కసిరెడ్డితో సంబంధమున్న మరో ఇద్దరిని అరెస్ట్ చేశారు. తాజాగా మాజీ ఐఏఎస్ అధికారి ధనుంజయ్ రెడ్డి, జగన్ ఓఎస్డీగా వ్యవహరించిన కృష్ణమోహన్ రెడ్డిలను కూడా అరెస్ట్ చేశారు. ఇక ఇదే కేసులో రాజంపేట పార్లమెంటు సభ్యులు మిథున్ రెడ్డి కూడా ఉన్నారు. అయితే సుప్రీంకోర్టు నుంచి ముందస్తు బెయిల్ తెచ్చుకోవడంతో ఆయన అరెస్ట్ ఆగిందంటున్నారు. అయితే మిథున్ రెడ్డిని ఇప్పటికే సిట్ అధికారులు విచారించారు. కానీ కీలకమైన నిందితులు ఇచ్చిన స్టేట్ మెంట్ ఆధారంగా మాజీ ముఖ్యమంత్రి జగన్ ను అరెస్ట్ చేయడానికి రంగం సిద్ధమయినట్లు సమాచారం. ఈ కేసులో జగన్ ను ఏ క్షణమైనా అదుపులోకి తీసుకుని విచారణ చేసే అవకాశముందని ప్రచారం ఏపీలో జరుగుతుంది. మద్యం స్కామ్ జగన్ మెడకు చుట్టుకుంటుందని తొలి నుంచి అందరూ భావిస్తుంది. నాడు స్కిల్ డెవలెప్ మెంట్ కేసులో చంద్రబాబును అరెస్ట్ చేసి యాభై మూడు రోజుల పాటు జైల్లో ఉంచిన నేపథ్యంలో ఈ నెలలోనే జగన్ అరెస్ట్ జరిగే అవకాశాలున్నాయంటున్నారు. . ఇప్పటికే గత ఐదేళ్ల పాటు జగన్ తో సన్నిహితంగా ఉన్నవారందరూ ఒక్కొక్కరుగా ఈ కేసులో అరెస్ట్ అవుతున్నారు. వారు కీలకమైన సమాచారం సిట్ అధికారులకు ఇచ్చినట్లు చెబుతున్నారు. అయితే వైసీపీ నేతలు కూడా జగన్ అరెస్ట్ అవుతారని వ్యాఖ్యానిస్తుండటం ఇందుకు అద్దంపడుతుంది. ఎన్నికలకు ముందుగానే అరెస్ట్ చేస్తే సింపతీ అన్నది రాకుండా పోతుందని, చంద్రబాబు నాటి అరెస్ట్ కు రిటర్న్ గిఫ్ట్ ఇచ్చే పనిలో కూటమి ప్రభుత్వం ఉందని అంటున్నారు. నిన్న మాజీ మంత్రి పేర్ని నేని, నేడు భూమన కరుణాకర్ రెడ్డి కూడా జగన్ ను అరెస్ట్ చేస్తారని చెప్పడం వెనక అదే కారణమంటున్నారు. అయితే జగన్ కూడా మానసికంగా అరెస్ట్ కు సిద్ధమయ్యారని వైసీపీ నేతలే చెబుతుండటం విశేషం

## మహిళలకు ఫ్రీ బస్సు పథకానికి ముహూర్తం ఏంటి?'

-మొదటిపేజీ తరువాయి

అమలు చేయడానికి ముహూర్తం ఏమిటని ప్రశ్నించారు. మహిళలకు హామీ ఇచ్చిన మేరకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చెయ్యాలని వైఎస్సార్‌సీపీ తరఫున డిమాండ్ చేస్తున్నామని బొత్స తెలిపారు. సోమవారం విశాఖ నుంచి ప్రెస్ మీట్ లో మాట్లాడిన బొత్స.. ' తల్లికి వందనం ఇస్తారో ఇవ్వరో తెలియదు. ఆడబిడ్డ నిధి పథకం అమలుకు %జూ%4కి సంబంధం ఏమిటి?, %జూ%4 కి పథకాలకు లింక్ పెట్టడం ఏమిటి..? , లబ్ధిదారులను కూటమి ప్రభుత్వం మోసం చేసింది. ఈ పథకం అమలు చేయనట్టేనా.. ఆడ బిడ్డ నిధి పథకంపై కూటమి నేతలు స్పందించాలి. ఇస్తారో ఇవ్వరో కూటమి ప్రభుత్వం చెప్పాలి. రాష్ట్రంలో మహిళలు అందరూ ఆలోచించాలి. ప్రభుత్వ డొంక తిరుగుడు వ్యవహారాన్ని గమనించాలి. ఆడ బిడ్డ నిధి పథకం ఎప్పటి నుంచి అమలు చేస్తారో చెప్పాలి. లేదంటే మహిళలను మోసం చేసిన వారు అవుతారు. విశాఖ ప్రజలు అభివృద్ధికి దూరంగా ఉన్నారు. 6 నెలలుగా జీవీఎంసీ కమిషనర్ లేరు. కీలకమైన జీవీఎంసీ కమిషనర్ స్థానాన్ని భర్తీ చేయకపోవడం దురదృష్టం. కూటమి ప్రభుత్వానికి అధికారం, దోచుకోవడం మాత్రమే అవసరం. కూటమి పార్టీల మధ్య సంఖ్యత లేదు. అధికారాన్ని అడ్డుపెట్టుకొని దోపిడీ చేసే ఆలోచనే తప్ప ప్రజా సమస్యలు ఈ ప్రభుత్వానికి పట్టవు. పోలీసులను అడ్డం పెట్టుకొని అధికార దుర్వినియోగం చేస్తుంది. కూటమి ప్రభుత్వం ప్రజా స్వామ్యాన్ని అబాసూపాలు చేస్తుంది. ఏడాది పాలనలో వ్యవస్థలు నిర్వీర్యం అయిపోయాయి. అన్ని వ్యవస్థలను ప్రభుత్వం చేతిలో పెట్టుకుని చట్టాన్ని చుట్టంగా చేసుకున్నారు. చంద్రబాబు ఎప్పుడు అధికారంలోకి వచ్చినా మహిళలు నష్టపోతారు. ఎన్నికల ముందు హామీలు ఇవ్వడం తరువాత మోసం చెయ్యడం బాబుకి అలవాటే' అని బొత్స సత్యనారాయణ మండిపడ్డారు.

## రూ. 10 లక్షల లోపు పనులు సాగునీటి సంఘాలు చేసుకోవచ్చు

-మొదటిపేజీ తరువాయి

మాత్రమే ఉన్నందున తక్షణం పనులను ప్రారంభించి పూర్తి చేయాల్సి ఉందని మంత్రి సూచించారు. ఇందుకు సూపరిండెంట్ ఇంజనీర్లు, చీఫ్ ఇంజనీర్లు నిరంతర పర్యవేక్షణ చేయటం ద్వారానే సకాలంలో పూర్తి కాగలవన్నారు. 10 లక్షలు దాటిన పనులకు ఏడు రోజుల గడువులో పూర్తి చేసే విధంగా షార్ట్ టెండర్లు పిలవాలని సూచించారు. రూ 10 లక్షల లోపు ఉన్న పనులను సాగునీటి సంఘాల ఆధ్వర్యంలో చేపట్టుకోవచ్చని రామానాయుడు తెలిపారు. ఆ రకంగా ఎక్కడికి అక్కడ సాగునీటి సంఘాలను చైతన్య పరచడం ద్వారా పనులు త్వరితగతిని పూర్తయ్యేలా చైతన్య పరచాలని ఇరిగేషన్ అధికారులకు, ఎమ్మెల్యేలకు సలహా ఇచ్చారు. గత ప్రభుత్వం ఓ అండ్ ఎం పనులను గాలికి వదిలేసిందని మంత్రి విమర్శించారు. కాలవల్లో తట్ట మట్టి తీయలేదు అన్నారు. కనీస మరమ్మతులైన షట్టర్లు, డోర్లు, గేట్లకు మరమ్మతులు చేయడం మరిచిందన్నారు. కనీసం గ్రీజు కూడా పెట్టలేదు అన్నారు. గతంలో వందలు, వేల కోట్లు వ్యయం చేసి ప్రాజెక్టులు, రిజర్వాయర్లు, కాలువలు డ్రైన్స్ నిర్మిస్తే, 2019లో వచ్చిన ప్రభుత్వం తన ఐదేళ్ల పదవీకాలంలో కనీస మెయింటెనెన్స్ చేయకుండా గాలికి వదిలేసిందని మంత్రి రామానాయుడు విమర్శించారు. ఫలితంగా ఆ పనులన్నీ పాడు పడే పోయే విధంగా తయారయ్యాయి అని అన్నారు. గత ప్రభుత్వ తప్పిదాలను సరిచేసుకుంటూ ఇరిగేషన్ రంగాన్ని ఇప్పుడిప్పుడే గాడిలో పెడుతున్నట్టు చెప్పారు. టెలికాన్ఫరెన్స్లో పలు జిల్లాల ఎమ్మెల్యేలు, స్పెషల్ చీఫ్ సెక్రటరీ సాయిప్రసాద్, కడా కమిషనర్ రామసుందర్ రెడ్డి, ఇరిగేషన్ అడ్వైజర్ వెంకటేశ్వరరావు, ఈఎన్సీ నరసింహమూర్తి, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సీఈలు, ఎస్ ఈలు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## వారిపై స్పెషల్ ఫోకస్ పెట్టండి..

-మొదటిపేజీ తరువాయి

రోహింగ్యాలు, ఉగ్రవాద సానుభూతిపరులు, స్లీపర్ సెల్స్ ఉనికిపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. దేశ, ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని, జాతీయ భద్రతను దృష్టిలో ఉంచుకుని రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ఉగ్రవాద కదలికలు, వారి సానుభూతిపరుల జాడలపై అప్రమత్తంగా ఉండాలని లేఖలో పేర్కొన్నారు. విజయనగరంలో ఒక యువకుడికి ఐసిస్‌తో సంబంధాలున్నాయని, పేలుళ్లకు కుట్ర పన్నిన విషయాన్ని తెలుగు రాష్ట్రాల నిఘావర్గాలు గుర్తించి అరెస్టు చేసిన క్రమంలో రాష్ట్ర పోలీసులు మరింత కట్టుదిట్టమైన చర్యలకు ఉపక్రమించాలన్నారు. ఉగ్రవాద సానుభూతిపరులు, స్లీపర్ సెల్స్, అక్రమ వలసదారులు, రోహింగ్యాల ఉనికిపై, అలాంటి వారి కదలికలపైనా అన్ని జిల్లాల అధికారులు తక్షణం అప్రమత్తం అవ్వాలని సూచించారు. ఎక్కడైనా ఉగ్ర నీడలు, వారి జాడలు కనిపిస్తే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చి సమగ్ర విచారణ చేపట్టాలన్నారు. ముఖ్యంగా తీర ప్రాంత జిల్లాల పరిధిలో ఈ తరహా కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రాష్ట్ర పోలీసు యంత్రాంగం శాంతిభద్రతలతోపాటు అంతర్గత భద్రతపైనా ప్రత్యేక దృష్టి సారిస్తే కేంద్ర ప్రభుత్వ చర్యలకి ఏపీ సహకారం తోడవుతుందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు.



## డిఎస్సీ విద్యార్థులకు ఉచితంగా బిట్స్ కలిగిన బుక్ లెట్

**విషయ నిపుణులు బాలరాజును అభినందించిన మంత్రి దుర్గేష్**

అమరావతి: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంతో విద్యారంగ అభివృద్ధి జరుగుతోందని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. సోమవారం వెలగపూడి సచివాలయంలోని రెండవ బ్లాక్ లో తన ఛాంబర్ లో మంత్రి కందుల దుర్గేష్ తన చేతుల మీదుగా ఎంతో మందిని టీచర్లుగా తీర్చిదిద్దిన 'ఎస్ అండ్ ఎస్ పబ్లికేషన్స్' వారి డీఎస్సీ ట్రై మెథడ్స్ మెటీరియల్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ అకాడమీ పాఠ్యపుస్తకాల ఆధారంగా, ప్రస్తుత సిలబస్ ప్రకారం గణితం, విజ్ఞాన, సాంఘిక శాస్త్రం ట్రై మెథడ్స్ మెటీరియల్ ను రూపొందించిన విషయ నిపుణులు బాలరాజును మంత్రి దుర్గేష్ అభినందించారు. దీంతో పాటు 1500కు పైగా బిట్స్ కలిగిన బుక్ లెట్ సైతం ఉచితంగా అందిస్తున్నారని తెలిపారు. డీఎస్సీకి ప్రిపేర్ అవుతున్నఅభ్యర్థుల్లో స్వీయ లోపాలు సవరించుకునే ప్రాక్టీస్ బిట్స్ తో పాటు గత పరీక్షల్లో ఇచ్చిన ప్రశ్నాపత్రాలతో ఉన్న మెటీరియల్ అభ్యర్థులకు ఉపకరిస్తుందని ఆకాంక్షించారు. కూటమి ప్రభుత్వం 16 వేలకు పైగా పోస్టులతో మెగా డీఎస్సీ ప్రకటించిన నేపథ్యంలో ఎస్జీటీ అభ్యర్థులకు మేలు చేసేలా మెటీరియల్ రూపొందించారని ప్రశంసించారు. రాష్ట్ర విద్యార్థులకు రాయితీపై మెటీరియల్ అందించాలని, అదే విధంగా ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న శిక్షణా

# ఏపీకి ఆ ఆరు కుంకీ ఏనుగులు

**తిరుపతి :** కర్ణాటక ప్రభుత్వం ఏపీకి ఆరు కుంకీ ఏనుగులు ఇచ్చేందుకు అంగీకరించింది. మే 21న ఈ ఏనుగులను అందించనుంది. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చొరవ, ఏడాది కాలంగా వివిధ మార్గాల్లో జరిగిన చర్చలు ఎట్టకేలకు ఫలించాయి. ఏపీకి 6 కుంకీ ఏనుగులు ఇచ్చేందుకు కర్ణాటక అంగీకరించిందికర్ణాటక కుంకీ ఏనుగులకు భారతదేశంలోని అనేక రాష్ట్రాలలో అధిక డిమాండ్ ఉంది. మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, కేరళ, ఉత్తరాఖండ్ సహా అనేక రాష్ట్రాలకు కర్ణాటక కుంకీ ఏనుగులను పంపిస్తుంది. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ లో కూడా ఈ ఏనుగులకు ఎక్కువ డిమాండ్ ఉంది. ఏడాది నుండి జరిగిన చర్చల తర్వాత ఇప్పుడు ఏపీకి ఆరు కుంకీ ఏనుగులు ఇచ్చేందుకు కర్ణాటక ప్రభుత్వం అంగీకారం తెలిపింది. ఆంధ్రప్రదేశ్‌కు మే 21న 6 కుంకీ ఏనుగులను పంపించనున్నారు. కర్ణాటక సీఎం సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం డి.కె. శివవ్ తో ఏపీ డిప్యూటీ సీఎం, అటవీ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ ఈ విషయంపై చర్చించారు. వీరి చర్చల ఫలితంగా ఆరు ఏనుగులు ఇచ్చేందుకు కర్ణాటక ప్రభుత్వం అంగీకరించింది. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ 8 కుంకీ ఏనుగులు ఇవ్వాలని కర్ణాటక ప్రభుత్వాన్ని కోరారు. దీనిపై స్థానికంగా వ్యతిరేకత రావడంతో ఆరు ఏనుగులు మాత్రమే ఇచ్చేందుకు కర్ణాటక అటవీ శాఖ అంగీకరించిందిదుబరే (కొడగు శిబిరం) నుంచి మాస్తి, దేవ, రంజన్, సక్రైబైల్ (షిమోగా క్యాంపు) నుంచి కరుణా, కృష్ణ, అభిమన్యు కుంకీ ఏనుగులను ఏపీకి ఇచ్చేందుకు కర్ణాటక అంగీకరించింది. కర్ణాటక దసరా మహోత్సవం ఘనంగా నిర్వహిస్తారు. ఈ మహోత్సవం కోసం వినియోగించే ఏ కుంకీ ఏనుగులను ఏపీకి ఇవ్వడంలేదని కర్ణాటక ప్రభుత్వం తెలిపింది. కర్ణాటక అటవీ, పర్యావరణ మంత్రి ఈశ్వర బి ఖండ్రే ఈ విషయంపై ప్రకటన జారీ చేశారు. పొరుగు రాష్ట్రాలతో సఖ్యత, సంబంధాలు పెంచుకోవడంతో పాటు, కర్ణాటక-ఆంధ్రప్రదేశ్ సరిహద్దుల్లో ప్రజల రక్షణలో భాగంగా ఈ ఒప్పందం చేసుకున్నట్లు తెలిపారు. గత ఆగస్టులో బెంగళూరులో జరిగిన ఏనుగులు-మానవ సంఘర్షణ అంతర్జాతీయ సదస్సులో కర్ణాటక-ఆంధ్రప్రదేశ్, తెలంగాణ అలాగే కేరళ రాష్ట్రాల మధ్య జరిగిన ఒప్పందంలో భాగంగా ఏనుగులు ఆయా రాష్ట్రాలకు అందిస్తున్నట్లు మంత్రి తెలిపారుగత ఏడాది ఆగస్టు 8న పవన్ కల్యాణ్ బెంగళూరులో పర్యటించారు. ఏపీలోని పలు జిల్లాల్లో ఏనుగుల బెడదను తగ్గించడానికి కుంకీ ఏనుగులను అందించాలని, అటవీ శాఖ సిబ్బందికి శిక్షణ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. సెప్టెంబర్ 27న కర్ణాటక బృందం ఏపీలోని విజయవాడలో పర్యటించి ఒప్పందం చేసుకున్నారు. మే 21న ఆరు కుంకీ ఏనుగులను అందించాలని నిర్ణయించుకున్నారు.

# "ప్రతిభాశాలి పుచ్చలపల్లి" మండల గ్రామాలలో వర్ధంతి వేడుకలు

**తోటపల్లి గూడూరు స్వర్ణసాగరం మే19**



ప్రతిభాశాలిపుచ్చలపల్లి సుందరయ్య అనివర్ధంతి సందర్భంగా వక్తలు కొనియాడారు. 40వ వర్ధంతి కార్యక్రమం తోటపల్లి గూడూరు మండలంలోని ఇస్కపాలెం,మల్లికార్జునపురం, పేదూరు, నరుకూరు మరియు వెంకన్నపాలెం హరిజనవాడ లలో వర్ధంతి కార్యక్రమం జరిగింది ముందుగా . కా!సుందరయ్య చిత్రపటానికి పూలమాలను ఇస్క పాలెం శాఖ కార్యదర్శి బండి శౌరి మరియు సిపిఎం మండల కార్యదర్శి ఈపూరు లక్ష్మయ్య పూలమాల వేసి జోహార్లు అర్పించారు అనంతరం ఇస్క పాలెం, మల్లికార్జునపురం సిపిఎం శాఖ ల మరియు సిపిఎం సానుభూతిపరులు వెంకన్నపాలెం హరి జనవాడ చింతా రామసుబ్బయ్య,ప్రసన్నల ఆధ్వర్యంలో మూడు చోట్ల మజ్జిగ చలివేంద్ర లు ఏర్పాటు చేయడం జరిగింది ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి ఈపూరు లక్ష్మయ్య మరియు సిఐటియు మండల కార్యదర్శి మారుబోయిన రాజా అన్ని చోట్ల పాల్గొని మాట్లాడుతూ కా!సుందరయ్య గారి జీవితంలో ఎన్నో ఒడు దుడుకులను ఎదుర్కొన్నారని , పార్టీలో ఎన్నో పదవులు అలంకరించారని. పదవులకువన్నె తెచ్చారని గుర్తు చేశారు స్వతంత్ర భారతదేశంలో ఆయన రాజ్యసభ సభ్యుడిగా 1952 1954 మధ్యలో పనిచేశారు పార్లమెంటులో రైతులు కార్మికుల హక్కుల గురించి గొంతెత్తి మాట్లాడిన ఏకైక గొప్ప వ్యక్తి సుందరయ్య గారిని 1964లో సీపీఐ లో విభజన జరిగాక సుందరయ్య భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐఎం స్థాపనలో కీలకపాత్ర వహించారని మొట్టమొదటి జనరల్ సెక్రటరీగా కూడా పనిచేశారని భారత దేశంలో కమ్యూనిస్టు పార్టీ లో ఆయన పాత్ర మరీ ముఖ్యముగా దక్షిణ భారత దేశంలో పార్టీ కోసం ఆయన పాత్ర గురించి, మరియు ఆయన జీవించిన ఆదర్శ జీవితం గురించి మరియు పేద ప్రజలకోసం ఆయన చేసిన సేవ మరువరానిదని, ఆ మహా నాయకుడి అడుగు జాడలలో నడవడమే అయనకిచ్చే నివాళి అని చెప్పారు. ఈ కార్యక్రమం లో టి పి గూడూరు సిపిఎం కమిటీ సభ్యులు పచ్చ మధు, మోచర్ల రాధయ్య, ఇనమాల కొండయ్య, కాల్తి రెడ్డి రమణమ్మ నరుకూరు సెంటర్ ఆటో యూనియన్ అధ్యక్షులు నాశన పరశు రామయ్య దయాకర్ కందిపాటి రమణమ్మ శివయ్య,జనార్ధన, వీరయ్య, చింతా రామసుబ్బయ్య, ప్రసన్న మరియు పార్టీ సభ్యులు సానుభూతిపరులు ప్రజలు పాల్గొని సుందరయ్య వర్ధంతి కార్యక్రమం జయప్రదం కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య గారి 40వ వర్ధంతి కార్యక్రమం తోటపల్లి గూడూరు మండలంలోని ఇస్కపాలెం,మల్లికార్జునపురం, పేదూరు, నరుకూరు మరియు వెంకన్నపాలెం హరిజనవాడ లలో వర్ధంతి కార్యక్రమం జరిగింది ముందుగా . కా!సుందరయ్య గారి చిత్రపటానికి పూలమాలను ఇస్క పాలెం శాఖ కార్యదర్శి బండి శౌరి మరియు సిపిఎం మండల కార్యదర్శి ఈపూరు లక్ష్మయ్య పూలమాల వేసి జోహార్లు అర్పించారు అనంతరం ఇస్క పాలెం, మల్లికార్జునపురం సిపిఎం శాఖ ల మరియు సిపిఎం సానుభూతిపరులు వెంకన్నపాలెం హరిజనవాడ చింతా రామసుబ్బయ్య,ప్రసన్నల ఆధ్వర్యంలో మూడు చోట్ల మజ్జిగ చలివేంద్ర లు ఏర్పాటు చేయడం జరిగింది ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి ఈపూరు లక్ష్మయ్య మరియు సిఐటియు మండల కార్యదర్శి మారుబోయిన రాజా అన్ని చోట్ల పాల్గొని మాట్లాడుతూ కా!సుందరయ్య గారి జీవితంలో ఎన్నో ఒడు దుడుకులను ఎదుర్కొన్నారని , పార్టీలో ఎన్నో పదవులు అలంకరించారని. పదవులకువన్నె తెచ్చారని గుర్తు చేశారు స్వతంత్ర భారతదేశంలో ఆయన రాజ్యసభ సభ్యుడిగా 1952 1954 మధ్యలో పనిచేశారు పార్లమెంటులో రైతులు కార్మికుల హక్కుల గురించి మాట్లాడిన ఏకైక గొప్ప వ్యక్తి సుందరయ్య అని పేర్కొన్నారు 1964లో సీపీఐ లో విభజన జరిగాక సుందరయ్య భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐఎం స్థాపనలో కీలకపాత్ర వహించారని మొట్టమొదటి జనరల్ సెక్రటరీగా కూడా పనిచేశారని భారత దేశంలో కమ్యూనిస్టు పార్టీ లో ఆయన పాత్ర మరీ ముఖ్యముగా దక్షిణ భారత దేశంలో పార్టీ కోసం ఆయన పాత్ర గురించి, మరియు ఆయన జీవించిన ఆదర్శ జీవితం గురించి మరియు పేద ప్రజలకోసం ఆయన చేసిన సేవ మరువరానిదని, ఆ మహా నాయకుడి అడుగు జాడలలో నడవడమే అయనకిచ్చే నివాళి అని చెప్పారు. ఈ కార్యక్రమం లో టి పి గూడూరు సిపిఎం కమిటీ సభ్యులు పచ్చ మధు, మోచర్ల రాధయ్య, ఇనమాల కొండయ్య, కాల్తి రెడ్డి రమణమ్మ నరుకూరు సెంటర్ ఆటో యూనియన్ అధ్యక్షులు నాశన పరశురామయ్య దయాకర్ కందిపాటి రమణమ్మ శివయ్య,జనార్ధన, వీరయ్య, చింతా రామసుబ్బయ్య, ప్రసన్న మరియు పార్టీ సభ్యులు సానుభూతిపరులు ప్రజలు పాల్గొని వర్ధంత కార్యక్రమం జయప్రదం చేశారు.

తిరుపతి

చిత్తూరు నెల్లూరు అనంతపురం

విలేకరులు కావలెను

సంప్రదించండి : 9440352036

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవనం కొరకు కనిగిరి ఇంచార్జి ఆర్డిఓకు వినతి పత్రం అందజేసిన కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్



**కనిగిరి స్వర్ణ సాగరం మే 19**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవనం కనిగిరిలో ఇంతవరకు లేకపోవడం చాలా బాధాకరమని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు.సోమవారం కనిగిరి రెవిన్యూ డివిజన్ కార్యాలయంలో కనిగిరి రెవిన్యూ డివిజనల్ ఇంచార్జి ఆర్డిఓ వెంకట శివరామి రెడ్డి కి కనిగిరిలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవనం కొరకు స్థల పరిశీలన చేయుటకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఇంచార్జి ఆర్డీవో సానుకూలంగాను స్పందించి ఉన్నత అధికారులు దృష్ట్యా త్వరిత గతిన స్థల పరిశీలన చేయుటకు చర్యలు చేపడతామని ఆయన తెలియజేశారు. ఈ సందర్భంగా కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ కనిగిరి పట్టణంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలతో దాదాపుగా 50 శాతం పైచిలుకు కలరు.కనిగిరి డివిజనల్ హెడ్ క్వార్టర్ లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవనం నిర్మించుటకు స్థలం కొరకు చాలా మార్లు అధికారులకు సంప్రదించాం, ఇంత వరకు ఎలాంటి ఫలితం లేదు. కనిగిరిలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు ఎలాంటి కమ్యూనిటీ హాలు లేదు కనిగిరి ప్రాంత%శీ% లోని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు తప్పనిసరిగా అంబేద్కర్ భవనం చాలా అవసరమని ఆయన తెలియజేశారు.చైర్మన్ తో పాటు మున్సిపల్ వైస్ చైర్మన్ మాణిక్యరావు,కో ఆప్షన్ సభ్యులు ఖాసీంసా,పులి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

## నిరుపయోగంగా మూతబడ్డ సర్వేపల్లి ఎస్సీ హాస్టల్

**పరిశీలించిన జనసేన సమన్వయకర్త సురేష్ నాయుడు**

**వెంకటాచలం స్వర్ణ సాగరం మే19**





సర్వేపల్లి నియోజకవర్గంలో సర్వేపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో నిరుపయోగంగా మూతబ డినప్రభుత్వ ఎస్సీ బాలుర వసతి గృహాన్ని సోమవా రం జనసేన పార్టీ సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు పరిశీలించారు. ఎంతోమంది ఎస్సీ విద్యార్థులకు ప్రయోజనం చేకూర్చే హాస్టల్ ను ఆనాటి పాలకులు పట్టించుకోకపోవడం విచారకర మన్నారు .ప్రభుత్వ వసతి గృహాల్లో ఎంతోమంది చదువుకొని ఉన్నత స్థాయికి ఎదిగిన వారు ఎందరో ఉన్నారని గుర్తు చేశారు. ఈ భవనంలో ఆకతా యిలు అసాంఘిక కార్యక్రమాలకు ఉపయోగించడం బాధాకరమన్నారు .కూటమిపాలెంలో భాగంగా జిల్లా యంత్రాంగం స్పందించి ఈ భవనాన్ని ప్రభుత్వ అవసరాలకు వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు ఈ పరిశీలనలో జనసేన నాయకులు మల్లికార్జున్ ఎస్ శ్రీహరి సుబ్రహ్మణ్యం రహీం అశోక్ మస్తాన్ చిన్న రహమాన్ తదితరులు పాల్గొన్నారు

## బి.టెక్ లో నెల్లూరు విద్యార్థికి బంగారు పతకం




**నెల్లూరు స్వర్ణ సాగరం మే19**

జె.యన్.టి.యు , అనంతపురం పరిధిలోని అనుబంధ ఇంజినీరింగ్ కళాశాలలలో కొడవలూరు మండలం , నార్త్ రాజుపాలెంలో గల శ్రీ వేంకటేశ్వర ఇంజనీరింగ్ కాలేజ్ (యస్.వి.సి.యన్) నందు 2020–24 బ్యాచ్ లో ఇంజనీరింగ్ పూర్తి చేసిన కాళిదాసు వెంకట కార్తీక్ అనే విద్యార్థికి 2023–24 విద్యా సంవత్సరానికి గాను బి.టెక్ ఇ.సి.ఇ (ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్) విభాగంలో గోల్డ్ మెడల్ రావడంజరిగింది.శనివారం అనంతపూర్ లో గల జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం ఆవరణలోని యన్.టి.ఆర్ ఆడిటోరియం లో జరిగిన వర్సిటీ 14వ స్నాతకోత్సవంలో ఛాన్సలర్ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ యస్.అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా కార్తీక్ బంగారు పతకం పొందారు.కార్తీక్ తండ్రి విజయ చంద్ర వింజమూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జీవశాస్త్ర ఉపాధ్యాయులు కాగా,తల్లి గృహిణి.బి.టెక్ అనంతరం గేట్ పరీక్ష వ్రాసి,ఐ.ఐ.టి లో ఎమ్.టెక్ చేయనున్నట్లు కార్తీక్ తెలిపారు.ఈ సందర్భంగా బంగారు పథక గ్రహీతకు అభినందనలు తెలియజేశారు.

## గణనాధుని సేవలో ఏపీ రాష్ట్ర జైలు శాఖ డిజిపి అంజని కుమార్



**కాణిపాకం ,మే 19 స్వర్ణ సాగరం**

గణనాధుని సేవలో అంజనీ కుమార్ ఐపిఎస్. కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారిని దర్శించుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జైళ్ల శాఖ డి.జి.పి అంజనీ కుమార్ , ఐపీఎస్ కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు, వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు శేషవస్త్రం చిత్రపటాన్ని అందజేసిన ఆలయ సూపర్డెంట్ వాసు, ఈ కార్యక్రమంలో సి.ఐ శ్రీధర్ నాయుడు, కాణిపాకం ఎస్సై ధరణిధర, టెంపుల్ ఇన్స్పెక్టర్ చిట్టిబాబు, చిత్తూరు జైళ్ల శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మహిళా ఆత్మహత్య-పోలీసులకు ఫిర్యాదు

**పెళ్లకూరు స్వర్ణసాగరం మే 19.**





అనుమానం పెనుభూతమై భార్యాభర్తల మధ్య చోటు చేసుకున్న వివాదం ఓ వివాహిత మహిళ ఆత్మహత్యకు దారితీసిన ఘటన పెళ్ళకూరు మండలంలో సోమవారం చోటుచేసుకున్నది. పోలీసులు, స్థానికుల సమాచారం మేరకు వివరాలు. మండలంలోని పునబాక దళిత కాలనీకి చెందిన పై పూరి మురళి, స్వాతి(30) దంపతుల మధ్య భర్త పై అనుమానంతో గత కొంతకాలంగా వివాదాలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో సోమవారం ఉదయం భార్యాభర్తలు గొడవపడ్డారు. దాంతో ఇంట్లో ఎవరూ లేని సమయంలో స్వాతి ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. స్థానికులు గుర్తించి హుటాహుటిన శ్రీకాళహస్తి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అప్పటికే ఆమె మృతి చెందినట్లు అక్కడ వైద్యులు నిర్ధారించారు. స్వాతి తరపున బంధువులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో స్థానిక ఎస్సై నాగరాజు తన సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి భర్త మురళిని అదుపులోకి తీసుకున్నారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని నాయుడుపేట ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. తల్లి మరణంతో చిన్నారులు చాణిక్యవర్మ, రీతు వర్మ గుండెలు బాదుకుంటూ రోదించడం చూపరులను కంటతడికి గురిచేసింది. మృతురాలు స్వాతి తన చిన్నారులతో కలిసి రెండు రోజుల క్రిందట భీమవరం గ్రామంలో జరిగిన అగ్నిగుండ మహోత్సవ కార్యక్రమానికి బంధువులతో కలిసి హాజరైనట్లు, ఒక్క రోజు వ్యవధిలోనే ఇలా ఆత్మహత్య చేసుకోవడం అన్యాయం అంటూ మృతురాలు బంధువులు ఆరోపిస్తున్నారు. ఈ క్రమంలో మృతురాలు బంధువులు పెద్ద సంఖ్యలో పోలీస్ స్టేషన్ వద్దకు చేరుకున్నారు.

## పారిశుద్ధ్య పనులు వేగవంతం



**సర్పంచ్ శాంతి సాగర్ రెడ్డి ఆధ్వర్యంలో**

**కాణిపాకం మే 19 స్వర్ణ సాగరం**

కాణిపాకం పంచాయతీలో పారిశుద్ధ్య పనులు వేగవంతం. కాణిపాకం పంచాయితీ పరిధిలో రాజారెడ్డి కాలనీలో డ్రైనేజ్ తో ఇబ్బంది పడుతున్న కాలనీవాసులు పంచాయితీ సర్పంచ్ శాంతి సాగర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే పంచాయతీ సెక్రెటరీ తో మాట్లాడి సంబంధిత సమస్యపై స్పందించి దగ్గరుండి సర్పంచ్ సమస్యను పరిష్కరిస్తున్నారు అని కాలనీవాసులు తెలియజేశారు. సర్పంచ్ శాంతి సాగర్ రెడ్డి మాట్లాడుతూ పంచాయతీలో ఏమైనా సమస్యలు ఉంటే నా దృష్టికి తీసుకురావాలని , సంబంధిత అధికారులతో వెంటనే మాట్లాడి పరిష్కరిస్తానని తెలియజేశారు.

## బంగారమ్మ తల్లి తిరునాళ్ల మహోత్సవంలో వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్



**కనిగిరి స్వర్ణ సాగరం మే 19**

హనుమంతునిపాడు మండలం దొడ్డిచింతల పంచాయతీలో బంగారమ్మ తల్లి తిరునాళ్ల మహోత్సవంలో కనిగిరి వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు.ఈకార్యక్రమంలో గాయం బలరామిరెడ్డి,యక్కంటి శ్రీనివాసరెడ్డి తానిగుండాల తిరుపతిరెడ్డి కటికల వెంకటరత్నం,సైకం ఏడుకొండలు రెడ్డి ,కేతబోయిన వెంకట కాశయ్య,మద్ది తిరుపతయ్య ,బాల గురవయ్య ,ముక్కు శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్.ఎస్.పురంలో అంబేద్కర్ క్రికెట్ క్లబ్ టోర్నమెంట్



నాగలాపురం -స్వర్ణ సాగరం,మే 19:

నాగలాపురం మండలం ఎస్.ఎస్.పురంలో అంబేద్కర్ క్రికెట్ క్లబ్ ఆధ్వర్యంలో కెప్టెన్ విక్రమ్,వైస్ కెప్టెన్ చంద్రన్ జ్ఞాపకార్థంగా ఎస్.ఎస్.పురం తెలుగుదేశం పార్టీ యువత అధ్యక్షుడు రాజేష్ మూడవ సంవత్సరం క్రికెట్ టోర్నమెంట్ను ప్రారంభించారు.ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ విక్రమ్, చంద్రన్ మా నుండి భౌతికంగా లేకపోయినా,మా గుండెల్లో చిరస్థాయిగా గుర్తుండే విధంగా వారి పేర్లు మీదగా ప్రతి సంవత్సరం మా గ్రామంలో ఈ టోర్నమెంటు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈ టోర్నమెంట్ ని నిర్వహించిన నిర్వాసికులు బాబు లోకేష్ రంజిత్ పవన్ మరియు ఎసిసి జట్లు పాల్గొన్నారు.

# సైనికులకు సంఘీభావంగా విజయోత్సవ తిరంగా ర్యాలీ



పెళ్లకూరు స్వర్ణసాగరం మే 19.

ఆపరేషన్ సింధూర్ విజయాన్ని పురస్కరించుకొని భారత సైన్యానికి సంఘీభావంగా సోమవారం మండల కేంద్రమైన పెళ్ళకూరులో వివిధ శాఖల అధికారులు నాయకులు కలిసి తిరంగా ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. త్రివర్ణ జాతీయ పతాకాలను చేతపట్టుకుని భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు చేస్తూ గ్రామంలోని ప్రధాన వీధుల్లో ర్యాలీ చేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు నరసింహులు, పార్టీ నాయకులు మురళి, తహసిల్దార్ ద్వారకానాథ్ రెడ్డి, ఎంపీడీవో ప్రమీల రాణి, మండల విద్యాశాఖ అధికారి శంకరయ్య, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ మనోజ్ కుమార్, ఇరిగేషన్ ఏఈ వెంకటేష్ ఆర్సెస్, ఎబివిపి, విశ్వహింద్ పరిషత్తు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# బంగారుపాళ్యం మండల టిడిపి ఎస్సీసెల్ కార్యదర్శిగా ఉమాపతి

బంగారుపాళ్యం.స్వర్ణసాగరం. మే 19



బంగారుపాళ్యం మండల తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ కార్యదర్శిగా తగ్గువారిపల్లి గ్రామ పంచాయతీకి చెందిన పీజీ ఉమాపతిని ఏకగ్రీవంగా మండల తెలుగుదేశం పార్టీ ఎన్నుకున్నారు తనకు మండల ఎస్సీ సెల్ కార్యదర్శిగా పదవి రావడానికి కారకులైన పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్, మాజీ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఎన్ పి జయప్రకాష్ నాయుడు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఎన్ పి ధరణి నాయుడు,ఎన్ పి విక్రమ్,తగ్గువారిపల్లి ఉపసర్పంచ్ లోకానాథనాయుడు, హేమచంద్రనాయుడు లకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డునంబర్ షబీర్,ఆర్ ఎస్ తేజరమ్,మహేష్, సోము,విజయ్ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలకు అభినందనలు తెలిపారు

# కమ్యూనిస్టు మహోన్నత నేత పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి

స్వర్ణ సాగరం ఓజిలి మే19:

ఓజిలి మండలం ఏనుగువాడ గ్రామంలో పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలో సీపీఎం జెండా సీపీఎం సభ్యులు శనగ చిన్నయ్య ఆవిష్కరించారు. సుందరయ్య గారి చిత్ర పటానికి సిపిఎం ఓజిలి మండల బాధ్యులు శివకవి ముకుంద పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండలం బాధ్యులు శివకవి ముకుంద మాట్లాడుతూ కులాలు లేవు అందరూ సమానమే అని ఉన్నత రెడ్డి కుటుంబంలో జన్మించిన సుందరయ్య రెడ్డి అనే పేరును తొలగించుకున్నారు. 1964 కమ్యూనిస్టు పార్టీ రెండుగా చీలినప్పుడు మాసిస్ట్ పార్టీ మొదటి కార్యదర్శిగా ఎన్నికయ్యారు. అప్పటినుండి దళిత గిరిజనులతో కలిసి వారి కుటుంబాలలో భోజనం చేసేవారు దళిత గిరిజనులు చదువుకు దూరం అవుతున్నారని రాత్రిపూట వారికి చదువు చెప్పేవారు. ప్రపంచంలో ఉన్న ప్రజలందరూ తన బిడ్డలుగా భావించి పెళ్లికి ముందు కుటుంబ నియంత్రణ చేసుకొని పెళ్లి చేసుకున్న మహనీయుడు సుందరయ్య. అంగు ఆర్భాటాలకు దూరంగా ఉంటూ పార్లమెంటుకు సైకిల్లో పోయిన ఏకైక వ్యక్తి సుందరయ. 1966లో నీలం సంజీవరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న అప్పుడు పుచ్చలపల్లి సుందరయ్య అనారోగ్యం బాగా లేకపోవడంతో నీలం సంజీవరెడ్డి సుందరయ్య నీకు ఏం కావాలో కోరుకోమని అడగడంతో ఆయన ఏమి ఆలోచించకుండా వీర తెలంగాణ సాయుధ పోరాటంలో ఇప్పటికీ శిక్ష అనుభవిస్తున్న వారిని విడుదల చేయమని కోరారు. అప్పుడు వారిని విడుదల చేశారు. వ్యవసాయ కార్మికులు ఉపాధ్యాయ విద్యార్థి కార్మికుల సమస్యలపై ఎన్నో



పోరాటాలు చేసి వారి సమస్యలను పరిష్కారం అయ్యేవరకు పోరాడేవారు. పొలాలలో కూలీలతో కలిసి పనిచేస్తూ వారితో కలిసి భోజనం చేసేవారు. సుందరయ్య గారి ఆస్తులు అన్ని పేద ప్రజలకు పంచి పెట్టిన వ్యక్తి వైద్యం కోసం ప్రజల బాధపడుతున్నారని నెల్లూరులో ప్రజా వైద్యశాలను ఏర్పాటు చేసి తక్కువ ఖర్చుతో ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నారు. కమ్యూనిస్టు పార్టీలో ఎంతోమంది కార్యకర్తలను తయారుచేసి పేద ప్రజల కు సేవలు అందించమని చెప్పిన మహనీయుడు పుచ్చలపల్లి సుందరయ్య 40 వ వర్ధంతి ఈ రోజు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎం శ్రీనివాసులు ఎం కిష్టయ్య టి ఈశ్వరయ్య చిన్న పెంచలయ్య ఎం సుమతి ఎం లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

# అవినీతి వీఆర్వో పై చర్యలు తీసుకోవాలి



టిడిపి దళిత నేత యాగాన్ని బెన్ని డిమాండ్.

పెళ్లకూరు స్వర్ణసాగరం మే 19.

అవినీతి, అక్రమాలకు పాల్పడుతూ నిరంతరం భూ సమస్యలు సృష్టిస్తున్న వీఆర్వో సుధాకర్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలుగుదేశం పార్టీ దళిత నేత యాగాన్ని బెన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఆయన పెళ్ళకూరు రెవెన్యూ కార్యాలయంలో జరిగిన గ్రీవెన్స్ డేలో తహసిల్దార్ ద్వారకానాథ్ రెడ్డి ని కలిసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని సర్వే నంబర్ 210/24లో 0.20 సెంట్లు, 360/19లో 0.08 సెంట్లు, 372/5బీ లో 0.94 సెంట్లు రెడ్డిపల్లి దొర స్వామికి సంబంధించిన భూమిని అదే ప్రాంతానికి చెందిన మరొకరి పేరుతో మార్చేశాడని ఆరోపించారు. గత కొంతకాలంగా ముడుపులు తీసుకుని ఒకరు భూమిని మరొకరికి మార్చేస్తూ గ్రామంలో అనేక వివాదాలు సృష్టిస్తున్నాడని విమర్శించారు. అయితే దొరసానికి సంబంధించిన భూమిని తిరిగి యధావిధిగా మార్చేందుకు మ్యుటేషన్ విషయమై గత పది నెలలుగా అందుబాటులో లేకుండా రెవెన్యూ కార్యాలయం చుట్టూ తిప్పుకుంటున్నాడని వీఆర్వో పనితీరుపై జిల్లా ఉన్నతాధికారులు కూడా ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్న వీఆర్వో సుధాకర్ పై పూర్తిస్థాయిలో పరిశీలించి చట్టపరమైన చర్యలు చేపట్టడమే కాకుండా బాధితుడు దొరస్వామికి పూర్తిస్థాయిలో న్యాయం చేయాలని కోరారు. ఆయన వెంట నాయకులు నాగయ్య, సునీల్, మనీ, శ్రీధర్ ఉన్నారు.

# "కార్మికుడు అనుమానాస్పద మృతి"..

.నాయుడుపేట స్వర్ణసాగరం,మే 19.

పట్టణంలోని మంగపతి నాయుడు కాలనీలో నివాసము ఉంటూ పట్టణానికి సమీపంలో ఉన్న అరబిందో కంపనీలో పని చేస్తున్న కార్మికుడు పోతుల గణేష్(38 వయస్సు) తాను నివసిస్తున్న చోటనే అనుమానాస్పదంగా మృతి చెందినట్లు తల్లి దండ్రుల ఫిర్యాదు మేరకు నాయుడుపేట పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ బాబీ గారు తెలియజేసారు.దర్యాప్తు అనంతరము మృతునికి సంబంధించిన పూర్తి సమాచారము తెలియపరుస్తామని పోలీసు వారు చెప్పుకొచ్చారు.

# 2024/25 విద్యా సంవత్స రంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఎస్సీ & ఎస్టీ విద్యార్థిని విద్యార్థులకు సిద్ధార్థ గౌతమి బుద్ధ ప్రతిభాపురస్కరాల ప్రదానోత్సవానికి ఎన్ రఘువీరా రెడ్డి కి డి ఎచ్ పి ఎస్ ఆహ్వానం





మడకశిర స్వర్ణ సాగరం మే 19

మడకశిర నియోజన వర్గంలోని 5 మండలాలలో వున్న ప్రభుత్వ ఉన్నత పాటశాల నందు చదువుకుని 10 వ తరగతి, ఇంటర్,మరియు డిగ్రీలలో మొదటి మూడు స్థానాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని, విద్యార్థులకు సిద్ధార్థ గౌతమ బుద్ధ ప్రతిభా పురస్కారాల ప్రదానోత్సవం కార్యక్రమంను డి ఎచ్ పి ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎం అర్ హనుమంతు ఆధ్వర్యంలో తేది జూన్ 9 2025 న మడకశిర పట్టణంలోని డి ఎచ్ పి ఎస్ కార్యాలయంలో నిర్వహించ తలచినాము కార్యక్రమ ముఖ్య అతిథి గౌరవనీయులు డాక్టర్ ఎన్ రఘువీరా రెడ్డి చేతుల మీదుగా అవార్డులను అందించబడును. కావున నేడు నీలకంఠపురంలోని వారి స్వగృహంలో మర్యాద పూర్వకంగా వారిని కలిసి వారికి ఆహ్వాన పత్రిక అందచేసి ఆహ్వానించడం జరిగింది. మరియు మడకశిర మండల విద్యా శాఖా అధికారి భాస్కర్ కి కూడా ఆహ్వాన పత్రం అందించి కార్యక్రమానికి పిలవడం జరిగింది.విద్యార్థుల తల్లిదండ్రులు తప్పకుండా విచ్చేసి ప్రతిభా పురస్కారాల ప్రదానోత్సవం కార్యక్రమంలో పాల్గొని విద్యార్థినీ విద్యార్థులను మనసార దీవించాలని కోరుచున్నామన్నారు. కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా కొంకళ్లు ఆధిజాంభవ మఠం పీఠాధిపతి ఓంకార స్వామి వారు, మాజీ శాసన సభ్యులు కే సుధాకర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ,ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ,మరియు మడకశిర నియోజక వర్గంలో ఉన్న 5 మండలాల విద్యాశాఖ అధికారులను ఆహ్వానించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సి పి ఐ నాయకురాలు అర్ జీ పవిత్ర, పి డి ఎస్ యు నాయకుడు ఉమేష్ నాయక్ డి ఎచ్ పి ఎస్ నాయకులు టి ఆర్ అంజి,రవి, స్వామి కుమార్ ఎన్ అంజి, మరియు నాగేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక చింతన ప్రతి ఒక్కరు అలవర్చుకోవాలి

తిరుపతి మోడల్ లో యాదాద్రిని తీర్చిదిద్దాలి

సామాన్యులకు బస చేసేందుకు సౌకర్యాలు కల్పించాలి

తెలంగాణ జై గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పంతంగి వీరస్వామి గౌడ్

స్వర్ణసాగరం సూర్యాపేట జిల్లా మే / 19



సమాజంలోని ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకొని శాంతిని నెలకొల్పాలని తెలంగాణ జై గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తెలంగాణ సామాజిక ఉద్యమకారుడు సూర్యాపేట జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ అధ్యక్షుడు పంతంగి వీరస్వామి గౌడ్ అన్నారు. సోమవారం యాదగిరిగుట్ట లోని లక్ష్మీ నరసింహ స్వామిని కుటుంబ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తిరుపతి మాదిరిగా యాదాద్రిని కూడా పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.భక్తుల సౌకర్య కోసం అన్ని హంగులతో నిర్మాణాలు చేపట్టేందుకు అధిక నిధులు కేటాయించాలని కోరారు. ప్రస్తుతం దేవాలయానికి వచ్చేటువంటి భక్తులలో విఐపి లకు మాత్రమే బస చేసేందుకు రూముల సౌకర్యం ఉందని, సామాన్యులకు కూడా రూ. 500 కే రూమ్స్ సౌకర్యం కల్పించాలని కోరారు.గత ముఖ్యమంత్రి కేసీఆర్ కోట్లాది రూపాయలు వెచ్చించి దేవాలయ నిర్మాణంతో పాటు వీలైనన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశారని గుర్తు చేశారు.యాదాద్రి దేవాలయం సమీపంలో భక్తులను మంత్రముగ్ధుల్ని చేసేలా పర్యాటక కేంద్రాన్ని తీర్చిదిద్దాలని దీనివల్ల ప్రభుత్వం కి ఆదాయం సమకూరుతుందని పంతంగి వీర స్వామి గౌడ్ సూచించారు.

# దళిత విద్యార్థి జేమ్స్ పై హత్యాయత్నం చేసి మూత్రం తాగించిన అగ్రకులరౌడీ గ్యాంగ్ ను రాచకంప పై అరెస్టు చెయ్యాలి

## -హీరో మోహన్ బాబు ఇంజనీరింగ్ కాలేజీలో అగ్రకులారాచకంపై హోమ్ మంత్రి స్పందించాలి

## దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి పందిటి మోహన్ డిమాండ్

కనిగిరి స్వర్ణ సాగరం మే 19

హీరో మోహన్ బాబు విద్యానికేతన్ ఇంజనీరింగ్ కాలేజ్ లో బీటెక్ చదువుతున్న దళిత విద్యార్థి జేమ్స్ పై హత్యాయతనం చేసి మూత్రం తాగించిన అగ్రకుల రౌడీ గ్యాంగ్ ముఠాను అరెస్టు చేయాలని హోం మంత్రి అనిత ఈ అనాగరిక అగ్రకుల ఆటవిక రౌడీయిజంపై

విచారణ జరిపించాలని దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి పందిటి మోహన్ డిమాండ్ చేశారు.సోమవారం కనిగిరిలో దర్శి చెంచయ్య భవన్ నందు దళిత విద్యార్థి జేమ్స్ పై అగ్రకుల రౌడీ గ్యాంగ్ జరిపిన అమానుష ఘటనపై నిరసన తెలియజేశారు చిత్తూరు జిల్లా హీరో మోహన్ బాబుకి చెందిన విద్యానికేతన్ ఇంజనీరింగ్ కాలేజీలో మూడో సంవత్సరం చదువుతున్న జేమ్స్ అనే దళిత విద్యార్థిపై అదే కాలేజీకి చెందిన కొందరు అగ్రకుల



విద్యార్థులు అగ్రకుల అహంకారంతో జేమ్స్ ని అంబేద్కర్ కులం నా కొడకా అంటూ నానా రకాలుగా అవమానించారు.చాలా కాలంగా సాగుతున్న ఈ కుల అవమానాలని తట్టుకోలేక జేమ్స్ ఎదురు తిరిగాడన్నారు అంతట అగ్రకుల విద్యార్థులు రౌడీ షీటర్ సాయి రూపేష్ మరియు చోటా బ్లడ్ గ్యాంగ్ ముటాచే జేమ్స్ పై హత్యాయతనం చేశారన్నారు. అంతేగాక జేమ్స్ మూత్రాన్ని జేమ్స్ చాతే తాగించి అమానమీయమైన చర్యకు పాల్పడ్డారన్నారు.ఇంజనీరింగ్ కాలేజీలో దళిత విద్యార్థిపై ఇంత హేయమైన హత్యాయత్నం మూత్రం తాగించడం జరిగిన స్థానిక పోలీసులు సరిగ్గా స్పందించలేదన్నారు.దళిత విద్యార్థి జేమ్స్ పై హత్యాయతనానికి పాల్పడిన అగ్రకుల విద్యార్థులకు రౌడీ గ్యాంగులకు స్థానిక కూటమి నాయకుల అండ దండాలు ఉన్నాయి అన్నారు. అగ్రకుల రౌడీ గ్యాంగ్ కి గొడుగు పడుతున్న స్థానిక పచ్చ చొక్కా పోలీసుల వైఖరికి నిరసనగా తాను ఆత్మహత్య చేసుకుంటానని జేమ్స్ ప్రకటించడంతో స్థానిక తిరుపతి దళిత సంఘాల ఆందోళనతో ఎస్పీ స్పందించారన్నారు.ఒంగోలులో నల్లమోటు అనే అగ్రకుల రౌడీ షీటర్ మోట నవీన్ అనే గిరిజన యువకుడి నోట్లో మూత్రం పోసిన ఘటనలో అప్పటి ఒంగోలు తాలూకా సి ఐ రాంబాబు మరియు ఎస్సై శ్రీనివాసరావును ప్రభుత్వం సస్పెండ్ చేసిందన్నారు. యూనివర్సిటీలో ర్యాగింగ్ వికృత రూపం దాల్చి దళిత విద్యార్థి జేమ్స్ పై సాటి అగ్రకుల విద్యార్థులు అంబేద్కర్ జాతి నా కొడకా అంటూ అవమానించడం బయట రౌడీ గ్యాంగులను తీసుకొని వచ్చి కిరాతక దాడి చేయించడం హెచ్చరిల్లుతున్న అగ్రకుల ఫ్యూడలిజం కి నిదర్శనం అన్నారు.దళిత విద్యార్థి జేమ్స్ పై హత్యాయతనం చేయించిన మూత్రం తాగించిన విద్యార్థులపై విద్యానికేతన్ ఇంజనీరింగ్ కాలేజీ యాజమాన్యం రాగింగ్ కేస్ నమోదు చేసి కాలేజీ నుంచి డి బార్ చేయాలని అన్నారు. రౌడీ గ్యాంగ్ సాయి రూపేష్ చోటా బ్లడ్ గ్యాంగ్ మరియు హత్యాయత్నానికి పాల్పడిన అగ్రకుల విద్యార్థులపై కూడా ఎస్సీ ఎస్టీ ఆక్ట్ బి ఎన్ ఎస్ 109 ప్రకారం అరెస్టు చేయాలన్నారు.ఆదిపత్య పోరులో ఒంగోలులో హత్యకు గురైన తెలుగుదేశం నాయకుడు వీరయ్య చౌదరి ఘటనలో అర్ధరాత్రి హుటాహుటిన ఒంగోలు వచ్చి పరిస్థితులను సమీక్షించిన హోమ్ మంత్రి అనిత దళిత విద్యార్థి జేమ్స్ పై హత్యాయతనం జరిపి మూత్రం తాపించిన అనాగరిక అగ్రకుల అమానుషం పై కనీసం ఐజి స్థాయి అధికారి చే విచారణ జరిపించాలని దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి పందిటి మోహన్ డిమాండ్ చేశారు.

# తెలుగు ప్రజల పండుగ పసుపు పండుగ మహానాడు కార్యక్రమం, ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి.





## ఘనంగా మడకశిర పట్టణంలో మినీ మహానాడు కార్యక్రమం.

మడకశిర స్వర్ణ సాగరం మే 19

మడకశిర పట్టణం ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎంపీ పార్థసారథి ఎమ్మెల్యే ఏం ఎస్ రాజు, జిల్లా అధ్యక్షుడు అంజినప్ప,మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి పాల్గొని తెలుగుదేశం పార్టీ జెండా వందనం చేసి తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించారు. కోటి సభ్యత్వాలు కలిగిన పార్టీ ఏదైనా ఉంది అంటే అది తెలుగుదేశం పార్టీనే అది కేవలం యువ నాయకులు నారా లోకేష్ బాబు చొరవతో సాధ్యమైంది. మా నాయకుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నన్ను నమ్మి మడకశిర నియోజకవర్గానికి నన్ను పంపినప్పుడు మీరందరూ హక్కున చేర్చుకొని గెలిపించినందుకు మీ అందరికీ సేవకుడిగా మీ నాయకుడిగా కష్టసుఖాల్లో 24 గంటలు నేను కానీ తిప్పేస్వామి అన్న కానీ అందుబాటులో ఉంటాం. నిజాయితీగా పనిచేసిన కార్యకర్తలను విస్మరించేది లేదు, ముఖ్యంగా తెలుగుదేశం పార్టీ ముసుగులో నమ్మకద్రోహం చేసిన నమ్మకద్రోహులను సహించేది లేదు. ఈ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ జెండా పట్టుకుని నైతిక హక్కు కూడా మీకు లేదు. తల్లి పాలు తాగి రొమ్ము గుద్దే రకంగా వ్యవహరించిన కన్న తల్లి లాంటి తెలుగుదేశం పార్టీ ద్రోహం చేసిన నాయకులను సహించేది లేదు. మడకశిర నియోజకవర్గానికి వచ్చినప్పుడు మీకు మాటిచ్చా మా ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు లా ఉండాలి అని అదేవిధంగా ఉంటా నడుచుకుంటా. నియోజకవర్గంలోని నాయకులను కార్యకర్తలను గుండెల్లో పెట్టుకొని కంటికి రెప్పలా కాపాడుకుంటాం. మడకశిర నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులకు కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా ఇన్ని రోజులు పెద్దలు తిప్పేస్వామి అన్న ఉన్నారు. ఇప్పుడు తిప్పేస్వామి అన్నకు తోడుగా నేను ఉంటా మీ అందరికీ ఫోను చేసిన ఎస్ఎంఎస్ చేసిన స్పందించే నాయకత్వం మీ అందరి ముందు ఉందని గర్వంగా చెప్పగలుగుతా ఉన్నా. మడకశిరలో ఎన్నికల్లో ఇచ్చిన అభివృద్ధి కార్యక్రమాలన్నీ అమలు చేసే దిశగా కార్యాచరణ చేసి ముందుకు సాగుతున్నాం. గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశీస్సులు యువ నాయకులు యువకుడు యువ గలం రథసారథి నారా లోకేష్ బాబు సహకారం సమిష్టి నాయకత్వంలో ఇక్కడున్నటువంటి నాయకులతో కలిసి మడకశిర నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకుపోతాం. నేను మీ అందరి తమ్ముడిగా అన్నగా మడకశిర నియోజక వర్గం 2024 ముందు 2024 తర్వాత అనే విధంగా మడకశిర నియోజకవర్గాన్ని రూపు రేఖలు మార్చే విధంగా అనుక్షణం పనిచేస్తాం. మడకశిర కు వక్క మార్కెట్ మేము ఏర్పాటు చేయబోతున్నాం. గతంలో ఈ నియోజకవర్గంలో నుంచి రెవిన్యూ శాఖ మంత్రిగా పనిచేసిన వాళ్ళు ఉన్నారు. వారు ఈ నియోజకవర్గానికి ఏమీ చేయలేదు మేము అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ నియోజకవర్గ అభివృద్ధికి రెవిన్యూ సమస్య లేకుండా చేయాలని సదుద్దేశంతో మడకశిర కు ఆర్డిఓ కార్యాలయాన్ని ఏర్పాటు చేయబోతున్నాం. మడకశిరకు ఆర్ అనంతపురం దగ్గర త్వరలో డిఫెన్స్ పరిశ్రమలు ఏర్పాటు కాబోతున్నాయి. మడకశిర నియోజకవర్గాన్ని సోలార్ హబ్ గా మార్చే దిశగా మడకశిర మండలంలో, గుడిబండ మండలంలో, రొల్ల అగలి మండల మధ్యలో సోలార్ ప్రాజెక్టు ఏర్పాటు చేయబోతున్నాం. అగలి మండలం గాయత్రి కాలనీలో పరిశ్రమలో రాబోతున్నాయి. నాయకులు కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉండండి, గ్రూపులు కట్టకండి , గ్రూపులు కట్టిన నియోజకవర్గంలో కొంతమంది నాయకులు ఏమైనా రో అనేది మీకందరికీ తెలిసిన విషయమే. గ్రూపులు కట్టి పార్టీని డ్యామేజ్ చేయాలని చూస్తే సహించేది లేదు. గత వైసిపి పాలనలో మాదిరిగా స్థానిక నాయకులు మాజీ ఎమ్మెల్యే మాదిరిగా సిఎంఆర్ఎఫ్ చెక్కులకు గాని, ట్రాన్స్ఫార్మర్లకు గానీ, ఇల్లు పట్టాలో మంజూరు చేయడానికి కానీ, చిన్నచిన్న ఉద్యోగాల కు మామూలను తీసుకొనే రకం కాదు,మేము తీసుకోము, తీసుకోబోము. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రైతులకు ఒక్క రూపాయి లంచం లేకుండా ట్రాన్స్ఫార్మర్లు అందజేశం, త్వరలో మరో 500 ట్రాన్స్ఫార్మర్లు రాబోతున్నాయి, మడకశిర నియోజకవర్గంలో ఉన్న వ్యవసాయ రైతులకు ట్రాన్స్ఫార్మర్ల కొరత రాదు రాకుండే విధంగా చూస్తాం. మడకశిర నియోజకవర్గానికి త్వరలో 20 సబ్ స్టేషన్లు రాబోతున్నాయి, పవర్ గ్రిడ్ ఏర్పాటు కాబోతుంది, అందులో భాగంగా దాదాపు నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కూడా రాబోతున్నాయి. ప్రతిపక్ష పార్టీ కాదు ప్రతిపక్ష హోదా రాలేదు కాబట్టి ప్రత్యర్థి పార్టీ, వాళ్లకు శాసనసభ్యుల గురించి కానీ ముఖ్యమంత్రి పనితీరు గురించి మాట్లాడే అవకాశం లేదు. ఎందుకంటే మేము నిజాయితీగా ఉంటాం, నిజాయితీగా పని చేస్తాం,గత ఐదు సంవత్సరాలలో మండలానికి ఒక బోరు వెయ్యలేదు, నీటి సమస్య వచ్చిన ఏ సమస్య వచ్చినా వారికి కావాల్సింది డబ్బు ప్రజలు పీల్చే గాలికి తప్ప ప్రతి ఒక్కదానికి డబ్బులు వసూలు చేసే నీచ సంస్కృతి మడకశిర నియోజకవర్గంలో గతవైసిపి పాలకులది.మేము అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు ఎక్కడ నీటి సమస్య ఉంటే అక్కడ బోర్లను వేయిస్తూ ఇప్పటివరకు నియోజకవర్గ వ్యాప్తంగా 150 బోర్లు వేయించడం జరిగింది. ప్రజలు తమ సొంత ఇంటికలను నెరవేర్చే విధంగా నియోజకవర్గానికి 20 ఇల్లు త్వరలో రాబోతున్నాయి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, ఐదు మండలాల కన్వీనర్లు, కార్యదర్శులు, మార్కెట్ యార్డ్ చైర్మన్, మెంబర్లు, జడ్పిటిసి సభ్యులు, అన్ని అనుబంధ సంఘాల నాయకులు,మున్సిపల్ కౌన్సిలర్లు, క్లస్టర్ యూనిట్ బూత్ ఇన్చార్జిలు మాజీ ప్రజా ప్రతినిధులు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సర్వేపల్లి మహానాడు శోభ



## రాష్ట్ర మంత్రి ఆనంద్ రామనారాయణరెడ్డి తో పాటు తెలుగుదేశం పార్టీ అతిరథ మహారథులు

వెంకటాచలం స్వర్ణ సాగరం మే 19

మండలంలోని చెముడు గుంట శ్రీడ్స్ కళ్యాణ మండపంలో సోమవారం మహానాడు సందర్భంగా ముందస్తు వేడుకలు ఘనంగా నిర్వహించారు. సర్వేపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో మొదట దివంగత ముఖ్యమంత్రి ఎన్ టి రామారావు విగ్రహానికి నివాళులర్పించి మహానాడుకు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర మంత్రివర్యులు ఆనం రామనారాయణరెడ్డి హాజరైనారు. కడపలో నిర్వహించు మహానాడు విజయవంతం కావాలని నేతలు పేర్కొన్నారు .ఈ వేడుకల్లో మాజీ శాసనసభ్యులు కొమ్మి లక్ష్మయ్య నాయుడు బొమ్మి సురేంద్రపోలంరెడ్డి దినేష్ రెడ్డి డాక్టర్ జెడ్ శివప్రసాద్ పెళ్ళికూతురు శ్రీనివాస్ రెడ్డి చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి జెమిని రమణయ్య అధిక సంఖ్యలో టిడిపి నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు

# యం డి పుత్తూరులో చేతిబోరుకు మరమ్మత్తులు




ఏర్పేడు స్వర్ణ సాగరం:-

తిరుపతి జిల్లా ఏర్పేడు మండలం యం డి పుత్తూరు గ్రామ మిట్టఇండ్లు నందు త్రాగునీటి చేతిబోరు మరమ్మత్తులకు గురైంది.విషయం తెలుసుకున్న సర్పంచ్ మోహనప్రియ మండలాధికారులతో సంప్రదించి మరమ్మత్తులకు కావలసిన సామగ్రి తెప్పించి చేతిబోరుకు మరమ్మత్తులు చేయించారు.బోరు మరమ్మత్తులకు గురైన విషయం తెలిపిన వెంటనే మరమ్మత్తులు చేయించిన సర్పంచ్‌ను మిట్టఇండ్లవాసులు అభినందించారు.

# డ్వాక్రా సంఘాల మహిళలకు బ్యాంకు లింకేజ్ రుణాలు కలేనా నీరు కారుతున్న ప్రభుత్వ ఆశయాలు




గుడిపాల స్వర్ణ సాగరం మే 19

గుడిపాల స్వయం సహాయక సంఘాలు డ్వాక్రా మహిళలకు బ్యాంకు లింకేజీ ద్వారా ప్రభుత్వం అందించే రుణాలు కలగానే మిగిలిపోయిందని మహిళలు వాపోతున్నారు వివరాల్లోకి వెళితే మహిళలు ఆర్థికంగా ఎదగాలని ఉద్దేశంతో డ్వాక్రా సంఘాల ద్వారా విరివిగా రుణాలు అందించి మహిళలు స్వయం ఉపాధి దిశగా అడుగులు వేసేందుకు శ్రీనిధి వివో బ్యాంకు లింకేజీ ద్వారా రుణ సౌకర్యం కల్పించి నెలసరి వాయిదాల పద్ధతిలో తిరిగి చెల్లించేలా ప్రభుత్వం చర్యలు చేపడుతున్నప్పటికీ ప్రభుత్వ ఆశయాలు అమలు కాకుండా నీరుగారిపోతుంది రుణాలు వాయిదా తీరిపోయి రెండు నెలలు కావస్తున్నప్పటికీ బ్యాంకు లింకేజీల ద్వారా కొత్త రుణాల కోసం ఎదురుచూస్తున్న డ్వాక్రా మహిళలకు చేదు అనుభవం ఎదురవుతుంది మండల వ్యాప్తంగా 800 కు పైగా డ్వాక్రా సంఘాలు ఉన్నాయి అయితే రుణాల వాయిదా తీరిపోయిన డ్వాక్రా సంఘాలకు గడచిన రెండు నెలలుగా కొత్త రుణాలు మంజూరు కావడం లేదు సంబంధిత వెలుగు అధికారులు ఆడిటింగ్ యాప్ల అప్డేషన్ ఆన్లైన్ సర్వర్లు పనిచేయడం లేదు అంటూ రుణాల మంజూరుకు కాలం వెళ్లదీస్తూ ససేమిరా అంటున్నారు అయితే రుణాల కోసం ఎదురుచూస్తున్న మహిళలకు చేదు అనుభవం ఎదురవుతోంది ఫలితంగా ప్రభుత్వము యొక్క ఆశయాలు నీరుగారిపోయి పరిస్థితి ఏర్పడింది ఇప్పటికైనా సంబంధిత వెలుగు అధికారులు ఆన్లైన్ కి సంబంధిత పనులు త్వరితగతిన చేపట్టి బ్యాంకు లింకేజీ మరియు ఇతర రుణాలను మంజూరు చేసేలా చర్యలు చేపట్టాలని మహిళలు కోరుకుంటున్నారు

# ఆపరేషన్ సింధూర్ విజయోత్సవ తిరంగా ర్యాలీ

కనిగిరి స్వర్ణసాగరం మే 19.



భారత సైన్యానికి కృతజ్ఞతలు తెలుపుతూ దేశ రక్షణలో ప్రాణ త్యాగం చేసిన వీర జవాన్లకు కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి నివాళులు అర్పించారు .ఆపరేషన్ సింధూర్ విజయాన్ని పురస్కరించుకొని భారత సైన్యానికి సంఘీభావంగా సోమవారం వివిధ శాఖల అధికారులు నాయకులు కలిసి కనిగిరి పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ నుండి ఒంగోలు బస్టాండ్ లోని డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు తిరంగా ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు.త్రివర్ణ జాతీయ పతాకాలను చేతపట్టుకుని భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు చేస్తూ గ్రామంలోని ప్రధాన వీధుల్లో ర్యాలీ చేశారు. ఈ కార్యక్రమంలో కనిగిరి డీఎస్పీ సాయి ఈశ్వర్ యస్వంత్ సీఐ ఖాజావలి,పోలీస్ శాఖ ఎస్సై లు,కనిగిరి తహసీల్దార్ రవి శంకర్,మున్సిపల్ కమిషనర్ దానియేలు జోసెఫ్ వివిధ శాఖల అధికారులు సచివాలయం సిబ్బంది టీడీపీ అభిమానులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర పాలఏకిరి సంఘం అధ్యక్షులు కుమార్ రాజా ను కలిసిన మొగిలీశ్వర్



బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.మే 19

బంగారుపాళ్యం మండల వైఎస్సాఆర్ పార్టీ బిసి సెల్ అధ్యక్షులు గా ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డ మాజీ రాష్ట్ర వడ్డెలు కార్పొరేషన్ డైరెక్టర్ జంగం మొగిలీశ్వర సోమవారం చిత్తూరు జిల్లా మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ ఎం బి కుమార్ రాజా ను బోడబండ్ల గ్రామస్థుల ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు ఈ సందర్భంగా మొగిలీశ్వర్ మాట్లాడుతూ తనకు మండల బిసి సెల్ అధ్యక్షులు గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు కుమార్ రాజను అభినందనలు తెలిపానని బంగారుపాళ్యం మండలం లో బీసీలను అందరిని కలుపుకుని వైఎస్సాఆర్ పార్టీ గెలుపునకు కృషి చేస్తానని మండలంలో బిసి కులస్థులకు అన్యాయం జరిగిన తనను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో యువనాయకుడు దిలీప్,బోడబండ్ల ఎంపీటీసీ హరి,తదితరులు పాల్గొన్నారు

# ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి!- సిపిఎం



స్వర్ణ సాగరం కె వి బి పురం:

అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబానికి ప్రభుత్వం ఆర్థికంగా సహాయం చేసే ఆదుకోవాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దాసరి జనార్ధన్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు సోమవారం నాడు రైతు తండ్రి సోదరునితో మండల వ్యవసాయ అధికారి కి, తాసిల్దార్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జనార్ధన్ మాట్లాడుతూ కేవీబీ పురం మండలం శ్రీనివాసపురం గ్రామానికి చెందిన యువ రైతు చంద్రబాబు వ్యవసాయ భూమిలో అప్పులు చేసి పెట్టుబడి పెట్టి పంటలు పండిస్తే తీవ్రమైన నష్టాల ఊబిలో కూరుకుపోయి అప్పులు ఇచ్చిన వారి ఒత్తిడి తట్టుకోలేక పురుగుల మందు తాగి ఆత్మహత్యకు గత డిసెంబర్ నెలలో పాల్పడ్డారని తెలిపారు. అప్పటినుంచి రైతు ఆత్మహత్యకు సంబంధించి ప్రభుత్వం ఇచ్చే ఆర్థిక సహాయానికి దరఖాస్తు చేసుకోవడానికి పోలీసు అధికారుల చుట్టూ తిరిగి విసిగి వేశారా అని తెలిపారు తక్షణమే ప్రభుత్వం స్పందించి రైతు ఆత్మహత్యకు కుటుంబానికి ఇచ్చే ప్యాకేజీని సత్వరం అమలుపరచి అప్పుల ఊబిలో ఉన్న కుటుంబాన్ని ఆదుకోవాలని జనార్ధన్ విజ్ఞప్తి చేశారు బాధితులకి ఇద్దరు భార్యలు నలుగురు పిల్లలు ఉన్నారని ఆ కుటుంబం వీధిన పడే పరిస్థితి ఏర్పడిందని ఆందోళన చెందారు స్పందించిన మండల వ్యవసాయ అధికారి, తహసిల్దార్ జిల్లా పై అధికారులకు నివేదికను పంపుతామని తెలిపారని చెప్పారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ కే వి బి పురం ప్రాంతీయ కార్యదర్శి నాగలాపురం నాగరాజు మరణించిన రైతు తండ్రి జూలయ్య తమ్ముడు తదితరులు పాల్గొన్నారు

# జాయింట్ కలెక్టర్ కు వినతి పత్రం అందించిన హమాలీ వర్కర్స్ యూనియన్



వి. కోట స్వర్ణ సాగరం మే 19

చిత్తూరు జిల్లా వి కోట మండల లోడింగ్ మరియు అన్ లోడింగ్ హమాలి కార్మికులకు వైద్య, ఆరోగ్య శాఖ ద్వారా వైద్య శిబిరంనిర్వహించాలని, హమాలి కార్మికులకు ఉచితముగా ఇళ్ల స్థలాలు ఇచ్చి హౌసింగ్ కాలనీ ఏర్పాటు చేయాలనీ తదితర కోర్కెలు ను అంగీకరించాలని కోరుతూ ఈ రోజు సోమవారం చిత్తూరు లో జాయింట్ కలెక్టర్ విద్యాదరి వారికి యూనియన్ జిల్లా అధ్యక్షులు చైతన్య, వి.కోట హమాలీ యూనియన్ కార్యదర్శి తంగరాజ్, యూనియన్ నాయకులు కలసి వినతి పత్రం ఇచ్చారు. జూన్ నెలలో వి. కోట లో హమాలీ కార్మికులకు వైద్య శిబిరం నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. హమాలీ వర్కర్స్ యూనియన్ ఆఫీస్ కు ప్రభుత్వ భూమి లో స్థలం ఇవ్వడానికి స్థానిక తహసీల్దార్ కి సిపార్స్ చేస్తామని జాయింట్ కలెక్టర్ నాయకులు హామీ ఇచ్చారు. హమాలీ యూనియన్ జిల్లా అధ్యక్షులు చైతన్య, కార్యదర్శి తంగరాజ్ లు జాయింట్ కలెక్టర్ కి హమాలీ కార్మికుల జీవన పరిస్థితి ని వివరించి బలహీన వర్గాలకు చెందిన వి కోట హమాలీకార్మికులు 200 మంది గత 30 ఏళ్లకు పైగా హమాలీ పనులు చేస్తున్నారని వీరికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అమలు చేయించాలని విజ్ఞప్తి చేశారు. జాయింట్ కలెక్టర్ హమాలి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

# కనిగిరి లో ఘనంగా మినీ మహానాడు కార్యక్రమం-పోటెత్తిన పార్టీ శ్రేణులు



కనిగిరి స్వర్ణ సాగరం మే 19

కనిగిరి లో ఎం బీ ఆర్ ఫంక్షన్ హాల్లో సోమవారం ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి ఆధ్వర్యంలో టీడీపీ మినీ మహానాడు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా కనిగిరి ఎమ్మెల్యే ఉగ్ర నరసింహ రెడ్డి మాట్లాడుతూ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు దేశాన్ని అభివృద్ధి పదంలో నడిపిస్తున్నారని ఆయన కొనియాడారు.సీఎం నారా చంద్రబాబు ఆశీస్సులుతో తెలుగుదేశం పార్టీ యువ నాయకులు నారా లోకేష్ బాబు చొరవతో సాధ్యమవుతుందని అన్నారు.అందులో భాగంగా దాదాపు నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందని అయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆరు మండలాల కన్వీనర్లు, కార్యదర్శులు, మార్కెట్ యార్డ్ చైర్మన్, మెంబర్లు,అన్ని అనుబంధ సంఘాల నాయకులు,క్లస్టర్ యూనిట్ బూత్ ఇన్చార్జిలు మాజీ ప్రజా ప్రతినిధులు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అమెరికాలో ఎంఎస్ పూర్తి చేసిన తెలుగమ్మాయి కుప్పాల కీర్తి




బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.మే 19

చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండల పరిధిలోని మంగళపల్లి పంచాయతీ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ సర్పంచుల సంఘం కార్యదర్శి కుప్పాలపల్లి స్థానిక సర్పంచ్ కుప్పాల మురళి కుమార్తె కుప్పాల కీర్తి యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా చికాగో యూనివర్సిటీ ఇన్ విస్కాన్సిన్, మిల్వాకి నందు ఎమ్మెస్ పూర్తి చేసి హెల్త్ ఇన్ఫర్మేషన్ అండ్ సైన్స్ నందు పట్టా పొందారు. చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం మండలానికి చెందిన వ్యక్తి కావడంతో ఎంతోమంది ఈమెకు శుభాకాంక్షలు తెలిపారు. కుటుంబ సభ్యులు తమ కుమార్తె పట్ల ఆనందం వ్యక్తం చేశారు. కుప్పాలపల్లి గ్రామస్తులు కీర్తి మరింత గొప్ప స్థాయికి ఎదగాలని తమ గ్రామానికి మంచి పేరు తేవాలని గ్రామస్తులు కోరారు.

# నిందితులను కఠినంగా శిక్షించాలి: సీపీఎం




స్వర్ణసాగరం -శ్రీకాళహస్తి

ఇంజినీరింగ్ విద్యార్థి జేమ్స్ పై పాశవికంగా దాడి చేసిన కులాహంకార నిందితులను కఠినంగా శిక్షించాలని సీపీఎం శ్రీకాళహస్తి ప్రాంతీయ కార్యదర్శి గంధం మణి డిమాండ్ చేశారు. జేమ్స్ పై దాడికి నిరసనగా సీపీఎం ఆధ్వర్యంలో సోమవారం స్థానిక అంబేద్కర్ సర్కిల్ వద్ద నిరసన తెలిపారు. మణి మాట్లాడుతూ స్వాతంత్రం సిద్ధించి 78 ఏళ్ళు కావస్తున్నా సమాజంలో ఇంకా కుల దురహంకార దాడులు జరగడం సిగ్గు చేటన్నారు. జేమ్స్ పై అగ్రవర్ణ విద్యార్థులు జరిపిన దాడి అత్యంత జగుప్సాకరమైన, సభ్య సమాజం తలదించుకునేలా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జేమ్స్ ఘటనను తీవ్రమైన నేరంగా భావించి, మరోసారి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అంగేరి పుల్లయ్య, పెనగడం గురవయ్య, రాధమ్మ, కుమార్, వేణు, వెంకటేష్,, రాజా, గురునాధం తదితరులు పాల్గొన్నారు.

# సుందరయ్య ఆశయం భావితరాలకు స్ఫూర్తి



స్వర్ణసాగరం -శ్రీకాళహస్తి

కమ్యూనిస్టు యోధుడు పుచ్చల పల్లి సుందరయ్య ఆశయాలు భావి తరాలకు స్ఫూర్తి అని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అంగేరి పుల్లయ్య అన్నారు. స్థానిక పుచ్చులపల్లి సుందరయ్య భవన్ లో సోమవారం సుందరయ్య 40వ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా సుందరయ్య చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. సమాజంలో సమానత్వం, న్యాయం, అణగారిన వర్గాల ఉద్ధరణ కోసం సుందరయ్య ఎన్నో త్యాగాలు చేశారని పుల్లయ్య కొనియాడారు. ఆయన ఆశయాలు నేడు కొట్లాదిమందికి స్ఫూర్తిగా ఉన్నాయని అన్నారు. అనంతరం పలువురికి సీపీఎం నూతన సభ్యత్వం ఇచ్చారు. సిపిఎం ప్రాంతీయ కార్యదర్శి గంధం మణి, పెనగడం గురవయ్య, కుమార్, వెంకటేష్, వేణు, సంక్రాంతి వెంకటయ్య, రాధమ్మ, రాజా, గురునాధం తదితరులు పాల్గొన్నారు.

# వజ్రాలపురం బోయకొండ గంగమ్మ జాతరకు వినాయక పూజతో అంకురార్పణ చేసిన ఆలయ ధర్మకర్తలు రాధమ్మ కృష్ణప్ప





బంగారుపాళ్యం.స్వర్ణసాగరం. మే 19.

చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం మండలం శ్రీ వజ్రాలపురం బోయకొండ గంగమ్మ 26వ వార్షికోత్సవ సందర్భంగా రాధమ్మ కృష్ణప్ప సోమవారం ఉదయం వినాయక పూజతో అంకురార్పణ చేశారు. అనంతరం అమ్మవారికి పూజా కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలను అర్చకులు అందజేశారు. మంగళవారం జరగబోయే కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని, అమ్మవారికి పొంగల్లు పెట్టి, అమ్మవారి వేషధారణలో వచ్చి భక్తులు తమ కోరికలను తీర్చుకోవాలని ఆలయ ధర్మకర్తలు రాధమ్మ కృష్ణప్ప తెలిపారు. ఈ సందర్భంగా రాధమ్మ కృష్ణప్ప మాట్లాడుతూ, సోమవారం మంగళవారం బుధవారం మూడు రోజులపాటు నిర్వహించే గంగమ్మ జాతరను జయప్రదం చేయవలసిందిగా భక్తులను కోరారు. ఇకపై రెండు రోజులపాటు హెూమాలు, అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించబడునని తెలిపారు. ఆలయ ధర్మకర్త రాధమ్మ కృష్ణప్ప కుమారులు గోపి మాట్లాడుతూ, బోయకొండ గంగమ్మ జాతర ను ప్రతి ఏటా అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్నామని, అమ్మవారి కృపతో మేము ఇంత గొప్ప స్థాయికి ఎదిగామని, శక్తి గల అమ్మవారిని అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని తెలిపారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ కమిటీ మెంబర్ బుస్సా నాగరాజు గౌడు మాట్లాడుతూ, గంగమ్మ జాతరకు జిల్లా, నియోజకవర్గ, మండల ప్రజలు పాల్గొని అమ్మవారి కుంకుమ, ప్రసాదాలను స్వీకరించవలసిందిగా కోరారు. మూడు రోజులు జరిగే రంగమ్మ జాతరకు జిల్లాలోని శాసనసభ్యులు, ఎమ్మెల్సీలు, వివిధ పార్టీల నాయకులు విచ్చేయుదురని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా మూడు రోజులపాటు సాంస్కృతిక కార్యక్రమాలు, అన్నదాన కార్యక్రమాలు, నిర్వహించబడునని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పూతల పట్టు నియోజకవర్గ శాసనసభ్యులు కలికిరి మురళి మోహన్, చిత్తూరు శాసనసభ్యులు గురజాల జగన్మోహన్, చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి నాని, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, తెలంగాణ మాజీ మంత్రి శ్రీనివాస గౌడ్, తెలుగుదేశం పార్టీ మండల మాజీ అధ్యక్షులు ఎన్ పీ జయప్రకాష్ నాయుడు, నూతన అధ్యక్షులు ఎన్పీ ధరణినాయుడు, ఐరాల మండలం అధ్యక్షులు హరిబాబు నాయుడు, పూతలపట్టు అధ్యక్షులు దొరబాబు చౌదరి, యాదమరి అధ్యక్షులు మొరార్జీ, ముఖ్య అతిథులుగా విచ్చేయనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ మెంబర్లు అట్లూరి వేణుగోపాల్, లేబాకుల మురళి, ఉషా నరేష్, శివలింగయ్య, ఎల్లప్ప, సుబ్బా నాయుడు,రామ్మూర్తి నాయుడు, రాజేంద్ర నాయుడు, శంకరయ్య, తులసి, కే. పట్టాభి, డి. వేణుగోపాల్ నాయుడు,తదితరులు పాల్గొన్నారు.

# తొట్టంబేడు టీడీపీ అధ్యక్షులుగా రావిళ్ల మునిరాజానాయుడు



తొట్టంబేడు, స్వర్ణసాగరం

తొట్టంబేడు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా రావిళ్ల మునిరాజానాయుడును సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గాలి మురళినాయుడు మూడు పర్యాయాలు మండల అధ్యక్షులుగా ఉండటంతో... పార్టీ నిబంధనల మేరకు ఆయన్ను మార్చారు. గాలి మురళినాయుడు స్థానంలో రావిళ్ల మునిరాజానాయుడుకు అవకాశం కల్పించారు. నూతన అధ్యక్షులుగా నియమించబడిన రావిళ్ల మునిరాజానాయుడును శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి అభినందించడంతో పాటు శుభాకాంక్షలు తెలియచేశారు. పూర్వపు అధ్యక్షులు గాలి మురళినాయుడును కూడా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గాలి చలపతినాయుడు తదితరులు పాల్గొన్నారు.

# తిరువూరులో ప్రజాస్వామ్యం ఖూనీ

రేపటి ఎన్నికైనా సజావుగా జరపండి'

ముగ్గురుతో మున్సిపల్ చైర్మన్ ఎన్నికలలో ఎలా గెలుస్తారు

కనీసం చైర్మన్ అభ్యర్థి కూడా టిడిపి లో గెలిచిన కౌన్సలర్ కాదు

వైస్ చైర్మన్ అని కూడా కౌన్సలర్లని కూడా చూడకుండా, మహిళలని కూడా చూడకుండా దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారు

పోలీసులు ఖాకి చొక్కాలు తీసి పచ్చ చొక్కాలు వేసుకొని పనిచేస్తున్నారు

విజయవాడ, 19 మే 2025:

టీడీపీ నేతలు అరాచకం సృష్టించిన కారణంగానే తిరువూరు మున్సిపల్ చైర్మన్ ఎన్నిక రేపటికి వాయిదా. పడిందని ఎన్టీఆర్ జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు దేవినేని అవినాష్ ధ్వజమెత్తారు. ఎన్నిక జరగకుండా ఉండటానికి టీడీపీ నేతలు చేసిన అరాచకం అంతా ఇంతా కాదన్నారు. 'ఎన్నిక జరగకుండా టీడీపీ ఎమ్మెల్యే కొలికపూడి హల్‌చల్ చేశారు. తిరువూరు మున్సిపల్ చైర్మన్ ఎన్నికల్లో పోలీసులు టీడీపీ కార్యకర్తల్లా వ్యవహరించారు. 20 మంది సభ్యులున్న కౌన్సిల్ లో వైఎస్సార్‌సీపీ 17, టీడీపీ 3 గెలిచింది. ఉప ఎన్నిక నేపథ్యంలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థినే గెలిపించాలనే వైఎస్సార్‌సీపీ కౌన్సిలర్లు నిర్ణయించుకున్నారు.

టీడీపీ ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాస్, టీడీపీ గూండాలు గుంపులుగా వచ్చారు. మా పై దాడిచేసేందుకు టిడిపి నేతలకు పోలీసులు మద్దతిచ్చారు. మా పార్టీకి చెందిన 1వ వార్డు కౌన్సిలర్ నిర్మలను పోలీసులే కిడ్నాప్ చేశారు. ఇంతకంటే నీచంగా దేశంలో ఏ రాజకీయ పార్టీ వ్యవహరించదు. స్వచ్ఛంధంగా వైఎస్సార్‌సీపీకే మద్దతిస్తున్నానని చెప్పినా నిర్మలను లాక్కెళ్లారు

చైర్మన్ పదవి కోసం చంద్రబాబు దగ్గర్నుంచి టిడిపి ఎమ్మెల్యే వరకూ అందరూ దిగజారిపోయారు. చైర్మన్ ఎన్నిక రేపటికి వాయిదా వేశారు. రేపటి ఎన్నిక సజావుగా జరపాలని ఎన్నికల కమిషనర్ ను కోరాం. రేపు మా కౌన్సిలర్లకు భద్రత కల్పించమని కోరాం. రేపు తిరువూరులో రెడ్ బుక్ రాజ్యాంగం కాకుండా అంబేద్కర్ రాజ్యాంగం అమలవుతుందని ఆశిస్తున్నాం' అని దేవినేని అవినాష్ స్పష్టం చేశారు.

తిరువూరులో ప్రజాస్వామ్యం ఖూనీ

తిరువూరులో ప్రజాస్వామ్యం ఖూనీ అయ్యిందన్నారు మాజీ ఎమ్మెల్యే వెల్లంపల్లి శ్రీనివాస్. 'టీడీపీ బరిలోని నిలిపిన చైర్మన్ అభ్యర్థి కూడా ఆ పార్టీకి చెందిన వ్యక్తి కాదు. పోలీసులు ఖాకీ దుస్తుల బదులు .. పచ్చ దుస్తులు వేసుకున్నారు. మా కౌన్సిలర్ ను లాక్కెళ్లి...ఆమె మెడలోని వైఎస్సార్‌సీపీ కండువాను తీసి చెట్లలో పడేశారు. ఎన్టీఆర్ జిల్లాలో అసలు పోలీసు వ్యవస్థ పనిచేస్తుందా అని పోలీస్ కమిషనర్ ను ప్రశ్నిస్తున్నాంతిరువూరులో జరిగిన విషయాలు తెలుసుకుని కమిషనర్ ఆశ్చర్యపోయారు. పోలీసులు టిడిపి తొత్తుల్లా పనిచేయడం బాధాకరం. రక్షణ కల్పించాల్సిన పోలీసులు...ఎంపీ ,ఎమ్మెల్యేకు అమ్ముడుపోయారు. ఎన్ని ప్రలోభాలు పెట్టినా వైఎస్సార్‌సీపీ అండగా నిలిచిన మా కౌన్సిలర్లను అభినందిస్తున్నాం. రేపు ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరగాలి' అని పేర్కొన్నారు వెల్లంపల్లి శ్రీనివాస్.

# వై.స్.ఎం.పి.పి 2 గా వైయస్సార్సీపి అభ్యర్థి విజయం సాధించారు .




స్వర్ణసాగరం తవణంపల్లె మే-19

చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం తవణంపల్లి మండల వై.స్.యం.పి.పి గా ఈ రోజు జరిగినటువంటి వైస్. యం.పి.పి ఎన్నికలలో నూతనముగా వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున ఎన్నికైన మండలంలోని చెర్లోపల్లె ప్రాదెసిక సభ్యురాలు పి.అనసూయమ్మని పార్టీ సభ్యులంతా ఏకాగ్రివంగా ఎన్నుకున్నారు. పై ఎన్నికలలో ఎటువంటి రాగద్వేషాలు, గొడవలు, జరగకుండా అన్ని వర్గాలను, నాయకులను కలుపుకొని సామరస్యంగా ఎన్నిక జరిపించిన పూతలపట్టు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు, ప్రస్తుత పార్టీ ఇంచార్జ్ డాక్టర్. సునీల్ కుమార్ . అనంతరం నూతన వై.స్.ఎం.పి.పి 2 ఎన్నికైన అనసుయమ్మ ని దుశ్శాలువాతొ సత్కరించారు. ఈ ఎన్నికను జయప్రదం చెసిన ప్రతి నాయకుడు కార్యకర్తకు దన్యవాదాలు తెలిపారు.అలాగే పార్టీ సీనియర్ నాయకులు గాంధీ బాబు, మండల ఎం.పి.పి.ప్రతాప్ సుందర్ రాయల్ రెడ్డి, మండల పార్టీ కన్వీనర్ హరి రెడ్డి, మాజీ ఎంపీపీ హరికృష్ణ రెడ్డి, జెడ్పిటిసి భారతి మధు కుమార్, మండల విప్ ధనుంజయ రెడ్డి, పార్టీ నాయకులు రవి రెడ్డి, రమణారెడ్డి రాజశేఖర్ రెడ్డి,మధు రెడ్డి, బాబు రెడ్డి, సుఖేష్ రెడ్డి, నియోజకవర్గ డాక్టర్ల విభాగ అధ్యక్షులు మణిరాజ్, మండల ఆర్టిఐ అధ్యక్షులు సబరీష్ ,బంగారుపాళ్యం మండల యస్.సి.సెల్ , సోషల్ మిడియా అధ్యక్షులు నాగరాజ్,సైలెష్ బాబు ,మరియు మండల, జిల్లా, రాష్ట్రస్థాయి అనుబంధ విభాగాల నాయకులు ఎంపిటిసిలు బిసి ఎస్సి నాయకులు చిట్టిబాబు, మురుగన్, పరదేశి, జగన్నాథం, చిన్నయ్య, షణ్ముగం, అనంత్ కుమార్ పార్టీ కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేసారు.

# బంగారుపాళ్యం మండల తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జి గా ఆర్ ఎల్ మోహన్ నాయుడు



బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.మే 19

చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండల తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జి గా బంగారుపాళ్యం మండలం కొత్త వెంకటాపురం గ్రామానికి చెందిన రాష్ట్ర గ్రానెట్ కార్యదర్శి ఆర్ ఎల్ మోహన్ నాయుడు ను బంగారుపాళ్యం మండల తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జి గా పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్, మాజీ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఎన్ పి జయప్రకాష్ నాయుడు, నూతన తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ఎన్ పి ధరణి నాయుడు, ఎన్ పి విక్రమ్, జనార్ధన గౌడ్ ఆధ్వర్యంలో ఒకగ్రీవంగా ఎన్నుకున్నారు క్లస్టర్ ఇన్చార్జి మోహన్ నాయుడు ను మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు కెవిపి యూత్ తరపున శుభాకాంక్షలు తెలిపినారు

# భక్తులకు మెరుగైన సేవలు

విజయవాడ, 19 మే 2025 :



ఇంద్రకీలాద్రిపై శ్రీ దుర్గామల్లేశ్వరస్వామి వార్ల సన్నిధిలో ప్రోటోకాల్ విధానం, ఆర్జిత సేవలు, దర్శనం ఏర్పాటు మెరుగుదల, ప్రజా రవాణా, త్రాగు నీరు, వివిధ సౌకర్యాల కల్పన పై ఆలయ కార్యనిర్వహణాధికారి వి.కె. శీనానాయక్ ఈరోజు సాయంత్రం వివిధ విభాగాల బాధ్యులు తో సమావేశం నిర్వహించారు. ఇటీవల దేవదాయ శాఖ కార్యదర్శి, కమిషనర్ నిర్వహించిన సమావేశంలో నిర్దేశం చేసిన అంశాలను సిబ్బందికి వివరించారు.భక్తుల సంతృప్తస్థాయి పెంచడం, గౌరవంగా మెలగడం, సాంకేతిక ఉపయోగించి భక్తులకు మెరుగైన సేవలు అందించడం గురించి, విభాగాల నుండి అంశాల వారీగా వివరాలు తెలుసుకుని సమీక్షించారు.ఈ కార్యక్రమంలో ఇఇ కోటేశ్వరరావు, ఏఈవోలు పి.చంద్రశేఖర్, ఎన్.రమేష్ బాబు,జె. శ్రీనివాసం తదితరులు పాల్గొన్నారు.



# హైట్ విషయంలో చిన్నతనంలోనే ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నా..

ఇండస్ట్రీలో చాలా మంది హీరోయిన్స్ నటనకు ప్రాధాన్యత ఉన్న పాత్రలు ఎంచుకుంటూ దూసుకుపోతున్నారు. హీరోలతో సమానంగా క్యారెక్టర్ ఉండే కథలను ఎంపిక చేసుకుంటున్నారు. ఇప్పటికే చాలా మంది తమ నటనతో ఎన్నో అవార్డ్స్ కూడా సొంతం చేసుకున్నారు. కొంతమంది హీరోయిన్స్ కెరీర్ బిగినింగ్ లోనే చాలెంజింగ్ పాత్రలు చేస్తూ మెప్పిస్తున్నారు. ఈ మధ్యకాలంలో యంగ్ హీరోయిన్స్ చాలా మంది కంటెంట్ ఉన్న సినిమాలు ఎంచుకుంటూ దూసుకుపోతున్నారు. రీసెంట్ గా ఓ బ్యూటీ చేసిన రెండు సినిమాలతో మంచి విజయాలను అందుకుంది. రీసెంట్ గా ఈ యంగ్ బ్యూటీ టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చి మంది విజయాన్ని అందుకుంది. అయితే చాలా మంది హీరోయిన్స్ లానే తాను కూడా ఎన్నో అవమానాలు, తిరస్కరణలు ఎదుర్కొన్నా అని తెలిపింది. ఇంతకూ ఆ బ్యూటీ ఎవరో తెలుసా.? చేసిన రెండు సినిమాలతో భారీ హిట్ అందుకుంది ఈ అమ్మడు. తమిళ్ లో తొలి సినిమాతోనే మంచి హిట్ అందుకుంది. అలాగే ఇప్పుడు తెలుగులోనూ డెబ్యూ సినిమాతో సాలిడ్ హిట్ కొట్టింది. ఆమె ఎవరో కాదు లేటెస్ట్ సెన్సేషన్ ఇవానా. ఈ ముద్దుగుమ్మ చైల్డ్ ఆర్టిస్ట్ గా కెరీర్ మొదలు పెట్టింది. ఆతర్వాత హీరోయిన్ గా మారింది. తమిళ్ లో లవ్ టుడే సినిమాతో పరిచయం అయ్యింది. ఈ సినిమా మంచి విజయాన్ని అందుకుంది. ఈ సినిమా తెలుగులోనూ డబ్ అయ్యి మంచి హిట్ గా నిలిచింది. ఈ సినిమా తర్వాత ఇవానా రీసెంట్ గా సింగిల్ సినిమా చేసింది. శ్రీవిష్ణు హీరోగా నటించిన సింగిల్ సినిమా ఇటీవలే విడుదలై మంచి విజయాన్ని అందుకుంది. ఈ సినిమాలో ఇవానా తన అందంతో పాటు నటనతో ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ సినిమా సక్సెస్ ను ఎంజాయ్ చేస్తుంది ఇవానా. ఇక ఇప్పుడు ఈ చిన్నదానికి తెలుగులో క్రేజీ ఆఫర్స్ క్యూ కడుతున్నాయి. ఇదిలా ఉంటే తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఇవానా మాట్లాడుతూ ఆసక్తికర కామెంట్స్ చేసింది. చిన్నతనంలో హైట్ విషయంలో చాలా మంది ఏడిపించేవారు అని తెలిపింది. చిన్నప్పుడు నేను హైట్ తక్కువగా ఉండటంతో చాలా అవమానాలు, రిజక్షన్స్ ఎదుర్కొన్నా. స్కూల్‌లో నన్ను ఫ్రెండ్స్ 'పొట్టి' అని ఏడిపించేవారు అని తెలిపింది. వాళ్ల మాటలు చాలా బాధపెట్టేవి దాంతో నేను చదువు పై పెద్దగా దృష్టి పెట్టలేకపోయాను అని తెలిపింది. ఇక చిన్న వయసునుంచే సినిమాల పై ఇంట్రెస్ట్ ఉండేది అని చెప్పుకొచ్చింది. ఇవానాకు తెలుగులో 'హ్యాపీడేస్' అంటే చాలా ఇష్టమట. ఈ సినిమా సాంగ్స్ తన ఫేవరెట్ అని తెలిపింది అని చెప్పుకొచ్చింది.. అలాగే ఫేవరెట్ హీరో అల్లు అర్జున్. ఆయన డ్యాన్స్‌కి పెద్ద ఫ్యాన్ అని తెలిపింది ఇవానా.ఖ



## 'సూర్య- వెంకీ అట్లూరి' కొత్త సినిమా ప్రారంభం

కోలీవుడ్ హీరో సూర్య, దర్శకుడు వెంకీ అట్లూరి కాంబినేషన్‌లో తెరకెక్కనున్న సినిమా పట్టాలెక్కింది. సూర్యకు రెట్రో, వెంకీ అట్లూరికి లక్కీ భాస్కర్ చిత్రాలు మంచి విజయాన్ని ఇచ్చాయి. ఇప్పుడు వారిద్దరూ కలిసి ఒక ప్రాజెక్ట్‌ను తాజాగా ప్రారంభించారు. తాజాగా ఈ సినిమా పూజా కార్యక్రమం హైదరాబాద్‌లో జరిగింది. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై నాగవంశీ దీనిని నిర్మిస్తున్నారు. ఇందులో మమితా బైజు హీరోయిన్‌గా నటిస్తుంది. జీవీ ప్రకాశ్ సంగీతం అందించనున్నారు. హిట్ ఫిల్మ్ 'సార్' (2023) (తమిళంలో 'వాతి'), దుల్కర్ సల్మాన్‌తో 'లక్కీ భాస్కర్' సినిమాల కోసం ఇతర భాషలకు చెందిన హీరోలను ఎంపిక చేసుకున్న దర్శకుడు వెంకీ అట్లూరి.. ఇప్పుడు మళ్లీ తమిళ హీరో సూర్యతో మరో సినిమా ప్లాన్ చేయడం విశేషం. త్వరలో షూటింగ్ ప్రారంభించి వచ్చే ఏడాది ప్రారంభంలోనే ఈ సినిమా విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు.

# ఆ టాలీవుడ్ హీరోయిన్‌తో విశాల్ పెళ్లి!

## ముహూర్తం కూడా ఫిక్స్!

కోలీవుడ్ యాక్షన్ హీరో విశాల్ పెళ్లిపై మళ్లీ రూమర్లు గుప్పుమంటున్నాయి. త్వరలోనే ప్రముఖ హీరోయిన్ తో కలిసి అతను వైవాహిక బంధంలోకి అడుగు పెట్టనున్నట్లు కోలీవుడ్ లో టాక్ వినిపిస్తోంది. ఇప్పటికే వీరిద్దరూ ప్రేమలో ఉన్నారని, పెద్దలు కూడా అంగీకారం తెలిపారని ప్రచారం జరుగుతోంది. త్వరలోనే వీరు తమ పెళ్లిపై అధికారిక ప్రకటన వినిపిస్తారని పలు స్థానిక, ఆంగ్ల పత్రికల్లో వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. కాగా ఆ మధ్యన నడిగర్ సంఘం భవనం నిర్మించాకే తన పెళ్లి ఉంటుందని గతంలో విశాల్ ప్రకటించాడు. అందుకు తగ్గట్టుగానే ఇటీవలే నడిగర్ సంఘం బిల్డింగ్ నిర్మాణం కూడా పూర్తయింది. ఇటీవల జరిగిన ఓ సమావేశంలో విశాల్ తన పెళ్లి గురించి మాట్లాడాడు. త్వరలోనే పెళ్లి చేసుకుంటానన్నాడు. నాది ప్రేమ వివాహమేనని.. త్వరలోనే మరిన్ని వివరాలు తెలియజేస్తానని అభిమానులతో చెప్పాడు. ఈ క్రమంలో విశాల్ పెళ్లి వార్తలు మరోసారి గుప్పుమంటున్నాయి. అన్నట్లు ప్రచారంలో ఉన్నట్లు విశాల్ తో ప్రేమలో ఉన్న హీరోయిన్ మరోవరో కాదు కబాలి నటి సాయి ధన్సిక. వీరిద్దరూ వివాహం చేసుకోబోతున్నాడన్న వార్త నిజమేనని విశాల్ సన్నిహితులు కూడా చెబుతున్నారు. ఈ రూమర్లకు బలం చేకూరేలా సోమవారం (మే19) సాయంత్రం సాయి ధన్షిక నటించిన యోగి దా సినిమా కార్యక్రమానికి విశాల్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నాడు. ఈ ఈవెంట్‌లోనే తనతో సాయి ధన్సిక వివాహ ప్రకటన ఉండొచ్చనే వార్తలొస్తున్నాయి. అంటే మరికొన్ని గంటల్లో దీనిపై ఓ క్లారిటీ రానుందన్నమాట. కాగా సాయి ధన్సిక కబాలి సినిమాతో వెండితెరకు పరిచయమైంది. అందులో రజనీకాంత్ కూతురిగా అద్భుతంగా నటించింది. ఆ తర్వాత తెలుగులో తెరకెక్కిన షికారు, అంతిమ తీర్పు, దక్షిణ వంటి చిత్రాల్లో హీరోయిన్‌గా నటించింది అందాల తార. ప్రస్తుతం కోలీవుడ్ లో లేడీ ఓరియంటెడ్ సినిమాల్లో ఎక్కువగా నటిస్తోంది సాయి ధన్సిక.





# అనారోగ్యం బారిన పడ్డ టాలీవుడ్ హీరోయిన్

అప్పట్లో తెలుగులో పలు సినిమాల్లో హీరోయిన్ గా చేసిన పూనమ్ కౌర్.. ప్రస్తుతం రాజకీయాలు అంటూ తిరుగుతోంది. ఇది కాకుండా ఎప్పుడో ఏదో ట్వీట్ వేస్తూ సోషల్ మీడియాలో హల్ చల్ చేస్తూ ఉంటుంది. అలాంటిది ఇప్పుడు తాను అనారోగ్య సమస్యతో బాధపడుతున్నానని, అందువల్లే ఇలా మారిపోయానని చెప్పుకొచ్చింది. తాజాగా ఓ ప్రైవేట్ ఈవెంట్ లో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుని కలిసి పూనమ్ కౌర్.. ఆయనకు ఓ బహుమతిని అందించింది. ఈ మేరకు ఓ ట్వీట్ చేసి.. తన హెల్త్ ప్రాబ్లమ్ గురించి కూడా బయటపెట్టింది. 'గత రెండు రోజులుగా ఫుడ్ ఎలర్జీతో బాధపడుతున్నాను. దీని వల్ల ఫైబ్రోమయాల్జియా అనే వ్యాధి కూడా వచ్చింది. అందుకే శరీరం ఇలా ఉబ్బిపోయింది. యాంటీ బయోటిక్స్ కూడా వాడుతున్నా కదా. అందుకే ఇలా' ?అని పూనమ్ కౌర్ ట్విటర్ లో రాసుకొచ్చింది. పూనమ్ కౌర్ ఎప్పుడూ పవన్ కల్యాణ్, త్రివిక్రమ్ పై సెటైర్స్ వేస్తూ ట్వీట్స్ పెడుతూ ఉంటుంది. ఆ మధ్య మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ లోనూ త్రివిక్రమ్ పై ఫిర్యాదు చేసింది. కానీ ఇదెక్కడ వరకు వచ్చిందో తెలీదు. ప్రస్తుతానికైతే పూనమ్.. నటిగా ఎలాంటి సినిమాలు చేయట్లేదు. కాకపోతే ?అప్పుడప్పుడు వార్తల్లో నిలుస్తూ ఉంటుంది.